ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 30 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 85
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### భారతదేశంలో ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయడం లేదా?

గత కొన్ని సంవత్సరాలుగా భారత దేశంలో ఈ-కామర్స్ కార్యకలాపాలు బలంగా పెరుగుతున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ వేగంగా పెరుగు తోంది. ఈ రంగంలో కూడా ఆవిష్కరణలు ఉన్నాయి. భారతదేశ ఈ-కామర్స్ రంగం రాబోయే రోజుల్లో వేగంగా అభివృద్ధి చెందనుందని మెకిన్సే అండ్ కంపెనీ నివేదిక తెలిపింది. భారతదేశంలో ఇంటర్నెట్ వినియోగదారులలో 20 నుండి 25 శాతం మంది మాత్రమే ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. ఇది నివేదిక ప్రకారం. అంటే 850 మిలియన్ల ఇంటర్నెట్ వినియోగదారులలో 200 మిలియన్ల కంటే తక్కువ మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తున్నారు. అమెరికా, చైనా మొదలైన అభివృద్ధి చెందిన మార్కెట్లతో పోలిస్తే భారతదేశంలో ఈ-కామర్స్

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



## పాత బస్తీ మెట్రో పనులకు
# గ్రీన్ సిగ్నల్

### అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు

- కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్
- హైదరాబాద్ నగరాన్ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు
- పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలి
- మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలి
- నగర మంచినీటి సరఫరా సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

సూర్య హైదరాబాద్

హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చే లక్ష్యంగా రానున్న పాతికేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలు తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, కేబుల్ వ్యవస్థపై దృష్టి పెట్టాలన్నారు. ఓఆర్ఆర్ వరకు వారసత్వ కట్టాలను పరిరక్షించి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. పాతబస్తీ మెట్రో పనులు వేగవంతం చేయాలని చెప్పారు. హైదరాబాద్‌కు ఐకానిక్‌గా మూసీ నదిని అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. హిమాయత్‌నగర్ నుంచి గాంధీ - మిగతా2లో



## ఉగ్రవాదులకు మతం లేదు

- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి
- ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయి
- ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసింది
- దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించాం

3

# పాక్ బిత్తర పోయింది



- ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేయడానికి ముహూర్తం కావాలా ఏంటి?
- ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం
- ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్
- మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు
- ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది

3లో



## ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుంది

- బీహార్ ఓటర్ల జాబితా సవరణలో తప్పులు జరిగితే జోక్యం చేసుకుంటాం
- ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నది
- బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారిస్తాం

3

## ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా



- 'రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది'
- బీజేపీలో చేరేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు
- పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికిని కోల్పోతుంది.
- తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తూనే ముస్లింలకు 10 శాతం ఇవ్వడం న్యాయం కాదు

2లో

## అందరం ఐక్యంగా పోరాడుతాం



- స్థానిక అభ్యర్థికే జూబ్లీహిల్స్ టికెట్!
- ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం
- ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 కోట్ల ఉచిత టికెట్లు ఇప్పటి వరకు పూర్తయ్యాయి
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

2లో



## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే

- భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు.
- పహల్గామ్ సూత్రధారి పాక్ ఆర్మీ చీఫ్ మునీర్.
- ట్రంప్-మునీర్‌ల లంచ్ విషయాన్ని మోదీ ఎందుకు ఖండించలేదు?


## రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం
# రాజీలేని పోరాటాలు



- బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్
- తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా.. ఆంధ్రా ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందే
- బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలి
- తమను నమ్మిన పాపానికి, తెలంగాణ రైతాంగానికి.. శాశ్వత అన్యాయం వడిగడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరిని తీవ్రంగా ఎండగట్టాలి
- ఇక్కడ చంద్రబాబు.. అక్కడ మోదీల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర సీఎం తహతహ లాడుతుండడాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నది

సూర్య హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన నేపథ్యంలో రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం.. వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడం కోసం.. రాజీ లేని పోరాటాలు మరింత ఉధృతం చేయాలి అని బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ సాగునీటి రంగాన్ని ఆగం చేసే దిశగా.. ఆంధ్రా ప్రభుత్వం నిర్మించనున్న బనకచర్ల ప్రాజెక్టును ఎట్టిపరిస్థితుల్లోనూ నిలువరించాల్సిందే అని కేసీఆర్ తేల్చిచెప్పారు. అందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను క్షేత్ర స్థాయిలో పోరాటాల కోసం కార్యోన్ముఖులను చేయాలని పార్టీ శ్రేణులకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర రైతాంగ సంక్షేమం కాపాడడం వ్యవసాయ సంక్షోభాన్ని నివారించడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వ పాలన వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ - మిగతా2లో




## 18 ఏళ్ల తర్వాత జులైలోనే నిండిన
# నాగార్జునసాగర్

- 26 గేట్లు ఎత్తి నీరు విడుదల
- నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన మంత్రులు
- 18 ఏళ్ల తర్వాత జులైలోనే నిండిన నాగార్జునసాగర్ జలాశయం
- ప్రస్తుతం 587.60 అడుగులకు చేరుకున్న నీటిమట్టం
- ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా నీరు ప్రవహిస్తోంది

సూర్య హైదరాబాద్

తెలుగు రాష్ట్రాలకు జీవనాడిగా ఉన్న నాగార్జునసాగర్ జలాశయం క్రస్ట్‌గేట్లు నేడు తెరుచుకున్నాయి. 18 సంవత్సరాల తర్వాత నెల ముందుగానే సాగర్ నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదతో సాగర్? ప్రాజెక్టు నిండుకుండలా మారింది. మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ సాగర్ నుంచి క్రస్ట్? గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. మొత్తం 26 గేట్లను 5 మీటర్ల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. స్పిల్ వే గేట్లు ద్వారా 2,04,048 క్యూసెక్కుల నీరు విడుదల అవుతున్నాయి. ప్రస్తుతం సాగర్ ఇన్ ఫ్లో 2,55,811 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 2,47,213 క్యూసెక్కులు. ఎగువన భారీ వర్షాలతో కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు వరద తాకిడి పెరిగింది. జూరాల, శ్రీశైలం ఇప్పటికే నిండగా వస్తున్న ఇన్‌ఫ్లోను క్రస్ట్‌గేట్ల ద్వారా కిందకు వదిలారు. కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ - మిగతా2లో



## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం

- రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు
- ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుంది
- ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుంది

3

# 18 ఏళ్ల తర్వాత జులైలోనే నిండిన నాగార్జునసాగర్

-మొదటిపేజీ తరువాయి

నాగార్జున సాగర్‌కు చేరుకుంటోంది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 587.60 అడుగులకు చేరుకుంది. పూర్తి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతం 305.86 టీఎంసీల నీరు జలాశయంలో ఉంది. గతానికి భిన్నంగా జులై నెలలోనే పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంది. 18 ఏళ్ల తర్వాత తొలిసారి చాలా ముందుగానే నిండింది. సాధారణంగా ఏటా ఆగస్టులో సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకుంటుంది. ఈసారి మహారాష్ట్ర, కర్ణాటక సహా రాష్ట్రంలోనూ భారీ వర్షాలతో జులైలోనే గేట్లు తెరుచుకున్నాయి. ఇవాళ ఉదయం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. ముందుగా 6 గేట్లు, తరువాత 14 గేట్లు అధికారులు తెరిచారు. మధ్యాహ్నానికి తరువాత 20 గేట్లను తెరిచారు. ఆ తరువాత మరో 6 గేట్లను తెరిచారు. మొత్తంగా 26 గేట్లు ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు.

**చాలా సంతోషంగా ఉంది**

నాగార్జున సాగర్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అనంతరం మంత్రి ఉత్తమ్? కుమార్? మీడియాతో మాట్లాడారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు నెహ్రూ పునాది వేస్తే ఇందిరాగాంధీ పూర్తి చేశారని తెలిపారు. 26లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే గొప్ప ప్రాజెక్టు ఇదని కొనియాడారు. సాగర్? కాలువల ద్వారా రెండు రాష్ట్రాల్లోని లక్షల ఎకరాలకు నీరందుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం వరి పండించడంలో రికార్డు స్థాయిలో ఉందని సంతోషం వ్యక్తం చేశారు.

ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి భారీగా నీరు ప్రవహిస్తోంది. ఐదు గేట్లను పది అడుగుల మేర ఎత్తి స్పిల్‌వే ద్వారా లక్ష క్యూసెక్కులకుపైగా కిందకు వదులుతున్నారు. శ్రీశైలం కుడి, ఎడమగట్టు జలవిద్యుత్తు కేంద్రాల్లో కరెంట్ ఉత్పత్తి చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 883 అడుగులకు చేరింది. నీటినిల్వ 204 టీఎంసీలుగా ఉంది. రాష్ట్ర మంత్రులు పర్యటన దృష్ట్యా నల్గొండ జిల్లా యంత్రాంగం నాగార్జునసాగర్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.

**రాష్ట్రంలోని ప్రాజెక్టులను ఆధునికరిస్తాము. పూడిక తీస్తాం**

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను ఆధునికరిస్తామని,అలాగే పూడిక తీస్తామని ,రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు . మంగళవారం ఆయన రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ ల తో కలిసి నాగార్జునసాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చేతుల మీదుగా శంకుస్థాపన చేయబడిన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఒక ఆధునిక దేవాలయం అని అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ల లోని 22 లక్షల ఎకరాలకు సాగునీరుతుందని చెప్పారు .జవహర్ కుడి కాలువ ద్వారా 11.74 లక్షల ఎకరాలు, లాల్ బహదూర్ ఎడమ కాలువ ద్వారా 10.38 లక్షల ఎకరాలకు నీరు అందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో మొత్తం 6 లక్షల 50వేల ఎకరాలకు సాగు నీరు అందుతుండగా, నల్గొండ జిల్లాలో 1,50,000 ఎకరాలు, సూర్యాపేట జిల్లాలో రెండు లక్షల 30 వేల ఎకరాలు ,ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్ష ఎకరాలకు ఆయకట్టుకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరందుతున్నదని తెలిపారు. 2005 సంవత్సరంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు స్వర్ణోత్సవాలు. నిర్వహించడం జరిగిందని చెప్పారు.తను ఆరుసార్లు శాసనసభ్యుడిగా,ఒకసారి పార్లమెంటు సభ్యునిగా ఉంటూ ఇప్పుడు ఇరిగేషన్ ప్రాజెక్టు మంత్రిగా నాగార్జున సాగర్ ద్వారా నీటిని వదలడం సంతోషంగా ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో తమ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత వానాకాలం,యాసంగి , వానాకాలం కలిసి రెండు లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని. పండించడం జరిగిందని, ఇందులో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పాత్ర ముఖ్యమని అన్నారు.సాగునీటితో పాటు నాగార్జునసాగర్ పవర్ ప్రాజెక్ట్ ద్వారా గడచిన 4 రోజులుగా 30000 క్యూసెక్కుల నీటిని తో పూర్తిస్థాయిలో,700 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు.

# పాత బస్తీ మెట్రో పనులకు గ్రీన్ సిగ్నల్

-మొదటిపేజీ తరువాయి

సరోవర్ వరకు మూసీ రివర్ ఫ్రంట్ పనులు వేగవంతం చేయాలన్నారు.

హైదరాబాద్ నగరాన్ని పర్యావరణ హితంగా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. విపరీతమైన కాలుష్యంతో దిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రస్తావించిన సీఎం అలాంటి పరిస్థితి హైదరాబాద్‌లో తలెత్తకూడదన్నారు. కోర్ సిటీలోని కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలించాలని ఆదేశించారు. దిల్లీ, ముంబయి, చెన్నై వంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని పేర్కొన్నారు.

నిర్మాణ రంగం నుంచి వ్యర్థాలు : పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సంబంధిత శాఖలన్నీ సమగ్ర డీపీఆర్‌లు తయారు చేయాలని సీఎం తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించాలని నిర్మాణ రంగ వ్యర్థాలను నగరంలో ఎక్కడపడితే అక్కడ డంప్ చేయకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

హైదరాబాద్ నగరంలో మంచినీరు, మురుగు నీటి సరఫరా వ్యవస్థను పూర్తిగా సంస్కరించాలన్నారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టడాల సంరక్షణ, వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకుగానూ కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి దానిని మరింత బలోపేతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు.

పాతబస్తీలో మెట్రో పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో ఏమాత్రం జాప్యం చేసిన సహించబోమని హుకుం జారీ చేశారు. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి.

ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని నిర్దేశించారు. మూసీ రివర్ ఫ్రంట్‌కు సంబంధించి హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు పనులు వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఓఆర్ఆర్ నుంచి మూసీ వైపు వచ్చే క్రమంలో కొత్వాల్‌గూడ జంక్షన్‌లో మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సూచించారు. మూసీపైన బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు రూపొందించాలని నిర్దేశించారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని మార్గనిర్దేశం చేశారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందేలా హైదరాబాద్ నగర మంచినీటి సరఫరా సీవరేజీ బోర్డు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. బోర్డు తమకున్న వనరులను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే అంశంపై ప్రత్యేక ప్రణాళిక రూపొంచుకోవాలని ఆయన సూచించారు. ఓఆర్ఆర్ పరిధిలోని వారసత్వ కట్టాలను పరిరక్షించి వాటిని పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కులీకుతుబ్ షాహీ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ మార్గదర్శకాలను సవరించి మరింత బలోపేతం చేయాలని సీఎం ఆదేశించారు.

పాతబస్తీలో మెట్రో అనుమతులు : పాతబస్తీలో మెట్రో పనుల కోసం అవసరమైన నిధులు ఇప్పటికే విడుదల చేసినందున పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మెట్రో ఇతర ఫేజ్‌ల అనుమతులు, తదితర విషయాల్లో జాప్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించిన సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పనులు పట్టాలెక్కేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు.

మూసీ రివర్ ఫ్రంట్‌కు ప్రతీకగా కొత్వాల్‌గూడ జంక్షన్‌లో ఇండియా గేట్, గేట్ వే ఆఫ్ ఇండియా, చార్మినార్ లాంటి ఓ ల్యాండ్ మార్క్‌ను నిర్మించాలని సీఎం సూచించారు. మూసీపై బ్రిడ్జి కం బ్యారేజీలకు ప్రణాళికలు చేయాలన్నారు. అనుమతులు, నిబంధనల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు.

అధునాతన వసతులతో హోటల్ : మీరాలం ట్యాంక్ ఎదుట ఏర్పాటు చేసిన ఎస్టీపీలు వాటి సామర్థ్యానికి అనుగుణంగా పని చేసేలా చూడాలని సీఎం అన్నారు. జూ పార్క్, మీరాలం ట్యాంక్ సమీపంలో పర్యాటకులు బస చేసేందుకు వీలుగా అధునాతన వసతులతో హోటల్ నిర్మించాలన్నారు. జూపార్క్, మీరాలం ట్యాంక్?తోపాటు నగరాన్ని వీక్షించేలా హోటల్ ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు జయేష్ రంజన్, మాణిక్ రాజ్, ఇలంబర్తి, శ్రీదేవి, సర్ఫరాజ్ అహ్మద్, ఆర్.వి.కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, కమిషనర్ కే.శశాంక, అశోక్ రెడ్డి, ఎన్.వి.ఎస్.రెడ్డి, నరసింహారెడ్డి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

# గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదు

**స్పష్టం చేసిన స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్**

హైదరాబాద్

గోషా మహల్ అసెంబ్లీ స్థానానికి ఎట్టి పరిస్థితుల్లో ఉప ఎన్నిక రాదని స్థానిక ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక జరగనుందంటూ కొంత మంది సోషల్ మీడియా వేదికగా లేని పోని గందరగోళం సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. ఒకటి రెండు రోజుల్లో ఢిల్లీ పెద్దలు తనను పిలుస్తారన్నారు. తన బాధలు వారికి చెప్పిన తర్వాత తాను బీజేపీలో తిరిగి చేరే అంశంపై క్లారిటీ ఇస్తానని చెప్పారు. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై బీజేపీ అభ్యర్థి వ్యక్తిగతంగా పిలిస్తే.. వెళ్లి ప్రచారం చేస్తానని తెలిపారు.బీజేపీ రాష్ట్ర నాయకత్వం తనను గుర్తించకపోయినా.. తనను గుర్తించే వాళ్లు చాలా మంది ఉన్నారని పేర్కొన్నారు. బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని చెప్పుకొచ్చారు. వారంతా బయటకు వచ్చి మాట్లాడటానికి భయపడుతున్నారన్నారు. తాను వెళ్లి ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేస్తే అక్కడ బీజేపీ ఓటు బ్యాంక్ చాలా బాగా పెరిగిందని వివరించారు. తనపై ఎవరు ఎన్ని కుట్రలు చేసారో అన్ని తనకు తెలుసునని చెప్పారు.కేంద్ర మంత్రులు తనతో టచ్‌లోనే ఉన్నారని చెప్పారు రాజాసింగ్. తాను శివసేన, టీడీపీ, జనసేనలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలను ఈ సందర్భంగా ఆయన ఖండించారు. ఈ వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఇవన్నీ బీజేపీకి మిత్రపక్ష పార్టీలేనని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ కొత్త అధ్యక్షుడు రామచందర్ రావు బాగానే పని చేస్తున్నారంటూ ఆయనపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆయన నేతృత్వంలో తెలంగాణలో పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

అసలు జరిగింది ఇది..

హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి ఇటీవల ఎన్నిక జరిగింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు నామినేషన్ దాఖలు చేశారు. ఆయనకు ఢిల్లీలోని పార్టీ అగ్రనాయకత్వం ఆశీస్సులు మెండుగా ఉన్నాయి. అయితే అదే సమయంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సైతం ఈ పదవికి నామినేషన్ దాఖలు చేసేందుకు అనుచరగణంతో కలిసి పార్టీ కార్యాలయానికి తరలి వెళ్లారు. అయితే ఆయన్ని పార్టీ కార్యాలయం లోపలికి వెళ్లకుండా సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో ఆయన తీవ్ర మనస్తాపం చెందారు.అనంతరం అక్కడే బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి, నాయకులకు ఒక దణ్ణం అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా లేఖను పార్టీ అగ్రనాయకులకు పంపారు. వారు వెంటనే దానిని ఆమోదించారు. దీంతో గోషామహల్ ఎమ్మెల్యే మరో పార్టీలో చేరతారంటూ ఓ ప్రచారం అయితే ఊపందుకుంది. ఇది సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అయింది.మరోవైపు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో జూబ్లీహిల్స్‌తోపాటు గోషా మహల్ అసెంబ్లీ స్థానాలకు ఒకే సారి ఉప ఎన్నిక వస్తుందంటూ ఓ ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు బీజేపీని విడిచి పెట్టవద్దంటూ ఢిల్లీలోని కొంత మంది ఆ పార్టీ నేతలు.. రాజాసింగ్‌కు సూచించినట్లు తెలుస్తోంది. అందులోభాగంగా వారు పార్టీ అగ్రనాయకత్వంతో మధ్యవర్తిత్వం నెరుపుతున్నట్లు సమాచారం.ఈ నేపథ్యంలో మరికొద్ది రోజుల్లో ఎమ్మెల్యే రాజా సింగ్‌కు ఢిల్లీలోని బీజేపీ పెద్దల నుంచి పిలుపు వస్తుందని.. వారితో భేటీ తర్వాత మళ్లీ బీజేపీలో చేరే అంశంపై క్లారిటీ ఇస్తారనే ఓ చర్చ అయితే గోషామహల్‌లో సాగుతోంది. అదీకాక.. గత కొంత కాలంగా బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజాసింగ్ మధ్య కోల్డ్ వార్ నడుస్తున్నట్లు ఒక ప్రచారం అయితే సాగుతోంది.

## రాష్ట్ర రైతాంగ సంక్షేమం కోసం రాజీలేని పోరాటాలు చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు పార్టీ తరఫున క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యాచరణ మీద ఎర్రవెల్లి నివాసంలో అధినేత కేసీఆర్ సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు పార్టీ సీనియర్ నేతలు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి పాల్గొన్నారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను ఫణంగా పెట్టి ఆంధ్రా ప్రయోజనాలను కాపాడేందుకు స్వయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే పాలనా విధానాలను అమలు చేయడం దుర్మార్గం అని కేసీఆర్ మండిపడ్డారు. తమను నమ్మిన పాపానికి, తెలంగాణ రైతాంగానికి.. శాశ్వత అన్యాయం వడిగడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరిని తీవ్రంగా ఎండగట్టాలి. ఇక్కడ చంద్రబాబు.. అక్కడ మోదీల ప్రయోజనాలను కాపాడేందుకు రాష్ట్ర సీఎం తహతహ లాడుతుండడాన్ని తెలంగాణ సమాజం గమనిస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టును ఉద్దేశపూర్వకంగా పండబెట్టి.. వానాకాలం నాట్లు అయిపోతున్నా కూడా.. ఇంతవరకు రైతాంగానికి సాగునీరు అందించని రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ప్రజాక్షేత్రంలో నిలదీయాలి. కన్నెపల్లి పంప్ హౌస్ దగ్గర గోదావరి జలాలను ఎత్తిపోయాలి. పంపులను ఆన్ చేయాలి. చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపాలని కేసీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉంది. రైతులు వరి నాట్లు వేసుకుంటున్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరం దీని మీద పోరాటాలు చేయాలి. కాంగ్రెస్, బీజేపీ పరస్పరం ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. దీనిమీద బీఆర్ఎస్ పార్టీ గట్టిగా రెండు పార్టీలను నిలదీయాలి. ఇప్పటికే ప్రజా సమస్యల మీద పోరాడేందుకు బీఆర్ఎస్ విద్యార్థి విభాగాన్ని బలోపేతం చేస్తున్న దిశగా%% మిగతా అన్ని అనుబంధ వ్యవస్థలను బలోపేతం చేసి వాళ్లను క్షేత్రస్థాయిలో పోరాటంలో ప్రజలతో మమేకం చేయాలని కేసీఆర్ సూచించారు.

## అందరం ఐక్యంగా పోరాడుతాం

హైదరాబాద్

జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ నేతలు అజారుద్దీన్, నవీన్ యాదవ్ లతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో అనేక కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం. ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 కోట్ల ఉచిత టికెట్లు ఇప్పటి వరకు పూర్తయ్యే..6800 కోట్ల రూపాయలు విలువైన ఉచిత ప్రయాణం జరిగిందని మంత్రి అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం .లక్షల కుటుంబాలు లబ్ది పొందుతున్నారు. రైతు భరోసా ,రైతు రుణమాఫీ..సన్న వడ్ల కు 500 బోనస్ అందించాం. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. హైదరాబాద్ నగరానికి సంబంధించి గత ప్రభుత్వం సిటీ అవతల కొల్లూరు లో ఇల్లు కట్టినారు..అక్కడ కి పోయే పరిస్థితి లేదు. వారి ఉపాధి ఇక్కడ.. వారి నివాసాలు అక్కడ ఉండలేకపోతున్నారు. ప్రభుత్వం వారు నివసించే దగ్గరే ఇల్లు కట్టాలని ప్రణాళికలు వేస్తుంది. స్థలాలు ఉన్న వారికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు స్థలాలు లేని వారికి ఎలా ఇల్లు ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నాం. హైదరాబాద్ లోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నూతన్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నాం. హైదరాబాద్ లో దాదాపు 50 వేల రేషన్ కార్డులు వెరిఫికేషన్ పూర్తయ్యాయి..వాటిని పంపిణీ చేస్తాం. 2 లక్షల 80 వేల యూనిట్లు ఆరు కిలోల సన్న బియ్యం తీసుకునే అవకాశం పొందాయి. లక్షా 50 వేల కొత్త యూనిట్లు పేర్లు కొత్తగా రేషన్ కార్డుల్లోకి వచ్చాయి. రాజకీయాలకు అతీతంగా అర్హతలను బట్టి రేషన్ కార్డులు మంజూరు చేశాం. తెలంగాణ వచ్చిన తర్వాత గత 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు.


ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది. గురుకులాల్లో మెస్ చార్జీలు పెంచాం. పెద్దలకు మాత్రమే పరిమితమైన సన్న బియ్యం పేదలకు పంపిణీ చేస్తుంది. హైదరాబాద్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అనేక ఫ్లై ఓవర్ లు అండర్ పాస్ లు , ఎస్టీపీలు, పార్క్ లు డ్రెయినేజీ లు నిర్మిస్తున్నాం. తెలంగాణ వచ్చిన తర్వాత హైదరాబాద్ కి కృష్ణ గోదావరి తప్ప అదనంగా ఒక్క చుక్క నీరు తేలేదు... కాంగ్రెస్ హయాంలో తెచ్చిన నీరు తప్ప మళ్ళీ రాలేదు. గోదావరి ఫేజ్ 2 కింద 15 టీఎంసీ ల నీళ్ళు తెచ్చే ప్రక్రియ కొనసాగుతుంది. హైదరాబాద్ నగరం పెరుగుతుంది . వాటర్ హార్వెస్టింగ్ చేసి అండర్ గ్రౌండ్ వాటర్ పెంచడానికి అవగాహన కల్పిస్తున్నాం. హైదరాబాద్ కాలుష్య రహితంగా మారుస్తున్నాం.. రింగ్ రోడ్డు లోపల ఈవి, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో లు మాత్రమే అనుమతులు ఇచ్చాం. ఆర్టీసీ బస్సులు కూడా ఎలక్ట్రిక్ బస్సులు మారుస్తున్నాం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మెరుగైన సేవలు అభివృద్ధి కోసం అధికార పార్టీకి గెలిపించండని అన్నారు.

గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన ప్రజల సమస్యలు పరిష్కారం చేస్తున్నాం. ప్రజయుత కార్యక్రమాలు చేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి. ముఖ్యమంత్రి, సహచర మంత్రుల సహకారంతో క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నాం అభివృద్ధి చేస్తున్నాం. అభ్యర్థులు స్థానిక జూబ్లీహిల్స్ నియోజకవర్గం కి చెందిన వారే ఉంటారు. అభ్యర్థులు ఎవరున్నా అందరూ కలిసి పనిచేస్తారు..టికెట్ ఎవరు అనేది పార్టీ నిర్ణయిస్తుంది. ఆశావహులు అన్ని డివిజన్ లలో వుంటారు. పార్టీని బలోపేతం చేస్తారు. బయట వారికి టికెట్ ఇవ్వం.. అందరం కలిసి పనిచేస్తాం. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని అన్నారు. అభ్యర్థుల పై సర్వే జరుగుతుంది ఎవరు మెరుగ్గా ఉంటే వారికి అవకాశాలు వస్తాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్నాం..ఇక్కడ కూడా గెలుస్తాం. స్థానిక ప్రజలతో మమేకమై.. వారికి అందుబాటులో ఉన్నవారికి అవకాశం ఇస్తామన్నారు.

పార్టీ నేతల సమన్వయం కోసం ఆరుగురు కార్పొరేషన్ చైర్మన్లు ముగ్గురు మంత్రులం మా ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకుపోతున్నాం. ప్రజా సమస్యల పరిష్కారం అయి జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ను గెలిపించండి. అందరం ఐక్యంగా పోరాడతామని అన్నారు.


## ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా

ఖమ్మం



దేశం కోసం, రైతుల కోసం పని చేసే పార్టీ బీజేపీ అని ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఖమ్మం జిల్లా బీజేపీ అడ్డా కాబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం పర్యటనలో ఉన్న ఆయన మాట్లాడుతూ.. ‘ బీజేపీలో చేరేందుకు కమ్యూనిస్టులు సిద్ధంగా ఉన్నారు. నాతో కొంతమంది కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ ఉనికిని కోల్పోతుంది. తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తూనే ముస్లింలకు 10 శాతం ఇవ్వడం న్యాయం కాదు. బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి. అలాగని మేము ముస్లిలకు వ్యతిరేకం కాదు. ఓబీసీ ద్వారా 10 శాతం రిజర్వేషన్ ముస్లింలకు ఉంది. బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తోంది. రాష్ట్రంలో రైతు బంధు అయిపోయింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెరమీదకు రైతు బంద్‌ను తీసుకొచ్చారు. ఖమ్మం మున్సిపాలిటీ బీజేపీ పార్టీ కైవసం చేసుకోబోతుంది. మనలో ఏమైనా విభేదాలు ఉంటే వాటిని పక్కనపెట్టి పార్టీ కోసం పని చేయాలి. రాబోయే స్థానిక సంస్థల, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరబోతోంది’ అని రాంచందర్ రావు జోస్యం చెప్పారు.

# పాక్ బిత్తర పోయింది..



న్యూఢిల్లీ

ఉగ్రవాదులను మట్టిలో కలిపినందుకు భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం, భారత సేనల శౌర్య, ప్రతాపాల ప్రదర్శన తర్వాత విజయోత్సవాలు చేసుకుంటున్నామన్నారు. 140 కోట్ల భారతీయుల ఐక్యత, ఇచ్ఛాశక్తి ఫలాలతో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్'పై లోక్‌సభలో వాడీ వేడిగా జరిగిన చర్చకు సమాధానంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తున్నారు. కాల్పుల విరమణలో అమెరికా పాత్రను మరోసారి తోసిపుచ్చిన ప్రధాని మోదీ.. కాంగ్రెస్, విపక్షాల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్ గాంధీకి ప్రధాని మోదీ కౌంటర్ ఇచ్చారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపుతో భారత్-పాక్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ ఇతర ఎంపీలు చేస్తున్న వ్యాఖ్యలపై ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు చెప్పలేదని స్పష్టం చేశారు. మంగళవారం లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై కొనసాగుతున్న చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో జరుగుతున్న చర్చపై మోదీ మాట్లాడుతూ.. ఈ వర్షాకాల సమావేశాలు భారత్ విజయోత్సవానికి నిదర్శనం. ఆపరేషన్ సిందూర్ విజయానికి ప్రతీకగా విజయ్ ఉత్సవ్. మన సైనికులు ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపారు. ఆపరేషన్ సిందూర్‌ను దేశం మొత్తం విజయోత్సవాలు చేసుకుంటోంది. ఉగ్రస్థావరాలను మనసైన్యం నేలమట్టం చేసింది.140కోట్ల మంది భారతీయులు నాపై నమ్మకం ఉంచారు. సైన్యం వెనుక దేశ ఉంది. మతం కోణంలో పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. శత్రువుకు ఊహకు అందని విధంగా శిక్ష విధించాం. సైనికులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చాం.

**పాక్ బిత్తర పోయింది**

'పహల్గాం ఉగ్రదాడికి ప్రతీ కారం తీర్చుకుంటామని చెప్పాం.. చేసి చూపించాం. పాక్‌లోకి చొచ్చుకెళ్లి ఉగ్రస్థావరాల్ని ధ్వంసం చేశాం. పాక్‌లోని ఉగ్రవాదుల హెడ్ క్వార్టర్స్‌ను కూల్చేశాం. కలుగులో దాక్కున్న ముష్కరులకు పొగపెట్టిమరీ మట్టిలో కలిపాం. పథకం ప్రకారం ఆపరేషన్ సిందూర్. భారత్ ప్రతీకార చర్యలను చూసి పాక్ బిత్తర పోయింది. ఆపరేషన్ సిందూర్ ముందు పాక్ తేలిపోయింది.ఆపరేషన్ సిందూర్ ముందుకు బ్లాక్ మెయిల్స్ పనిచేయవని చూపించాం' అని స్పష్టం చేశారు.

**కాంగ్రెస్‌కు హెడ్‌లైనే గతి**

56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్ నాపై విమర్శలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదు.. దేశాన్ని సపోర్ట్ చేసింది. కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చు కానీ.. ప్రజల హృదయాల్లో నిలవలేదు.

**మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది**

ఉగ్రవాదానికి ఊతం ఇస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌కు బదులిచ్చాం.మనం చేసిన దాడులనుంచి పాక్ ఎయిర్ బేస్‌లు ఇంకా కోలుకోలేదు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ 100శాతం విజయం సాధించాయి. సిందూ నుంచి సిందూర్ వరకు పరాక్రమాన్ని ప్రదర్శించాం. ఆపరేషన్ సిందూర్ తర్వాత మాస్టర్ మైండ్‌కు నిద్ర కరువైంది.

**పాక్ ప్రాధేయపడింది**

ఉగ్రవాదులతో పాకిస్తాన్ బంధం బహిరంగ రహస్యమే. ఉగ్రవాదాన్ని అణిచి వేయడమే భారత్ లక్ష్యం. మన మిస్సైల్స్ పాక్ మూల మూలల్లోకి చొచ్చుకుని వెళ్లాయి. మనం ఆపరేషన్ సిందూర్‌తో స్పందిస్తామని పాక్ కలలో కూడా ఊహించలేదు. ఆపరేషన్ సిందూర్‌తో సైనికులు పాక్ ఉగ్రవాదుల్ని చీల్చి చెండాడారు. ఇక చాలు అంటూ డీజీఎంవో సమావేశంలో పాక్ ప్రాధేయపడింది. మన దాడులతో పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. దయచేసి ఇంక దాడులు ఆపండి అంటూ ప్రాధేయపడింది.

**ఆపరేషన్ సిందూర్: ట్రంప్ ప్రమేయం లేదు**

ఆపరేషన్ సిందూర్‌ను ఆపమని ఏ ప్రపంచాది నేతలు మాకు ఫోన్ చేయలేదు. మే9న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నాకు ఫోన్ చేశారు.నేను బిజీగా ఉన్నాను. వాన్స్ చాలాసార్లు నాకు ఫోన్ చేశారు. పాక్ భారత్‌పై భారీ ఎత్తున మిస్సైళ్లతో దాడి చేయబోతోందని వాన్స్ నాకు చెప్పాడు. పాక్ దాడి చేస్తే తిప్పి కొడతామని చెప్పాను. పాక్ మూల్యం చెల్లించుకోక తప్పలేదు. ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది. పాక్ అజెండాను ఇంపోర్ట్ చేసుకునే పనిలో కాంగ్రెస్ ఉంది. ఆపరేషన్ సిందూర్ దాడి తాలూకా ఫొటోలు కావాలని కాంగ్రెస్ అడుగుతోంది. పాక్ మళ్లీ దుస్సహానికి పాల్పడితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు.

**మన దేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు**

అథమ్ పూర్ బేస్‌పై దాడి అంటూ పాక్ అసత్య ప్రచారాలు చేసింది. ఆ మరుసటి రోజే నేను అక్కడి వెళ్లి మన సైనికుల్ని అభినందించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్ దేశాన్నిపాలించింది. కానీ మనదేశ సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు నమ్మకం లేదు. పాక్ తప్పుడు వార్తల్ని కాంగ్రెస్ నేతలు ఇక్కడ ప్రచారం చేశారు. ఒక్క పాక్ మిసైల్ కూడా భారత్‌ను టచ్ చేయలేదు.

**ముమూర్తం కావాలా ఏంటి?**

ఆపరేషన్ మహాదేవ్‌పై ప్రధాని మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఆపరేషన్‌లో భాగంగా భారత్ సైనికులు పహల్గాం ఉగ్రవాదుల్ని హతమార్చింది. నిన్న టెర్రరిస్టులను ఎందుకు చంపారని విపక్షాలు అడిగాయి. ఎన్నిగంటలు ఆపరేషన్ మహాదేవ్ చేపట్టారని అఖిలేష్ యాదవ్ అడిగారు. ఉగ్రవాదుల్ని మట్టుబెట్టడానికి ఏమైనా ముమూర్తం కావాలా?

**కాంగ్రెస్‌ను పీవోకేను కోల్పోయాం**

కాంగ్రెస్ విధానం వల్ల పీవోకే విషయంలో భారత్ మూల్యం చెల్లించుకుంటోంది. కాంగ్రెస్ హయాంలో భారత్ పీవోకేని కోల్పోయింది. కాంగ్రెస్ వల్లే పీవోకే మనకు కాకుండా పోయింది.నెహ్రూ చేసిన తప్పులకు భారత్ ఇప్పటికీ మూల్యం చెల్లిస్తోంది.కాంగ్రెస్ వల్ల 33వేల చదరపు అడుగుల భూభాగాన్ని భారత్ కోల్పోయింది. కచ్చతీవును శ్రీలంకకు ఇందిర గిఫ్ట్‌గా ఇచ్చింది. పీవోకేను ఎప్పుడు వెనక్కి తెస్తారని అడుగుతున్నారు. పాక్‌కు నీళ్లు అప్పగించి భారత్‌లో సంకటస్థితి సృష్టించారు. సింధూ ఒప్పందం లేకుండా భారీ ప్రాజెక్ట్‌లు వచ్చేవి. నీళ్లు కాదు.. కాలువలు తవ్వేందుకు నెహ్రూ పాక్‌కు నిధులిచ్చారు. నెహ్రూ పాక్ అనుకూల విధానాలతో నిధి మనది.. నీళ్లు మనది పెత్తనం వాళ్లదా. నీళ్ల వివాదాల పరిష్కార బాధ్యతల్ని నెహ్రూ వరల్డ్ బ్యాంక్‌కు అప్పగించారు.

**టెర్రరిస్టుల ఏరివేతలో ఆ రెండు ఆపరేషన్‌లది కీలక పాత్ర : ప్రధాని మోదీ**

ఆపరేషన్ సిందూర్ కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభ లో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహాదేవ్ ఆపరేషన్ సిందూర్ కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు.

ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ గురించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోదీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పీఓకేను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతామండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్ఎస్‌సీలో శాశ్వత సభ్యత్వం కోసం మోదీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోదీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు.

# ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుంది

కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో బీహార్ ఓటర్ల జాబితా ను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిస్తున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్‌లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది.ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రిజవిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఈసీ చట్ట ప్రకారం పని చేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్త ఓటర్లను జాబితాలో చేర్చడమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టంచేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై ఆగస్టు 12, 13 తేదీల్లో విచారిస్తామని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలో ఉన్న అనేక మంది ఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని



పిటిషనర్‌లు సుప్రీంకోర్టుకు తెలియజేశారు. దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతో సహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్‌లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్‌లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డుకు, ఓటర్ ఐడీకి చోటు కల్పించాలని ఈసీని ఆదేశించింది.

## ఉగ్రవాదులకు మతం లేదు

న్యూఢిల్లీ

జమ్మూకశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్ సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదే పదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపీలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ను ఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు.పాకిస్థాన్ ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్ ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్ లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్ ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు.పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్ని కలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

## పాక్ అణ్వాయుధ బెదిరింపులకు తలొగ్గం

న్యూఢిల్లీ

ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్ధాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదో ఒక రోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు. కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు. పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహాదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

## అరెస్ట్ చేయాల్సింది గూండాలను.. సన్యాసినిలను కాదు.. బీజేపీపై శశిథరూర్ ఫైర్




మనుషుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు, బలవంతంగా మత మార్పిడిలు చేయిస్తున్నారనే ఆరోపణలతో ఛత్తీస్‌గఢ్‌లో కేరళ రాష్ట్రానికి చెందిన ఇద్దరు సన్యాసినిల ను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ స్పందించారు. దేశంలో అల్లరిమూక పాలన కొనసాగుతున్నదని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో.. ఎలాంటి తప్పు చేయకున్నా అమాయకులను తీసుకెళ్లి జైళ్లలో పెడుతున్నారని శశిథరూర్ ఆరోపించారు. ఛత్తీస్‌గఢ్ అరెస్ట్ చేసిన ఇద్దరు కేరళ సన్యాసినిలను ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం అరెస్ట్ చేయాల్సింది గూన్స్‌నని, నన్స్‌నని కాదని వ్యాఖ్యానించారు.


## తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే

న్యూఢిల్లీ



ఆపరేషన్ సింధూర్ అంశానికి సంబంధించి పార్లమెంట్‌లో వాడివేడి మాటల యుద్ధం జరుగుతోంది. ఆపరేషన్ సింధూర్ చర్చలో భాగంగా మంగళవారం కాంగ్రెస్ అటు రాజ్యసభ, ఇటు లోక్‌సభ వేదికగా ప్రశ్నల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీలు తమ మాటలతో కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడగా, ఏఐసీసీ సీనియర్ నేత రాహుల్ గాంధీ సైతం ఆపరేషన్ సిందూర్‌పై ప్రభుత్వం తీరును తప్పుబట్టారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. మన సైనికుల్ని యుద్ధానికి పంపి వారి చేతుల్ని కేంద్ర ప్రభుత్వం కట్టేసిందని మండిపడ్డారు. అందుకే మన యుద్ధ విమానాలు కూలాయన్నారు. రాహుల్ ప్రసంగిస్తూ.. ' భారత్-పాక్‌ల యుద్ధాన్ని ఆపానని ట్రంప్ ఇప్పటికి 29 సార్లు చెప్పారు. ట్రంప్ అబద్ధాలు చెబుతున్నప్పుడు మోదీ తిరిగి ఎందుకు ప్రశ్నించడం లేదు?, ఇందిరాగాంధీ ప్రదర్శించిన ధైర్య సాహసాల్లో 50 శాతం కూడా మోదీ చూపించలేదు. భారత సైన్యం ఎటువంటి తప్పు చేయలేదు. తప్పంతా కేంద్ర ప్రభుత్వానిదే. పహల్గామ్ సూత్రధారి పాక్ ఆర్మీ చీఫ్ మునీర్. మరి ట్రంప్‌తో కలిసి మునీర్ లంచ్ చేస్తారు. ఆయన్ని ట్రంప్ ఆహ్వానిస్తారు. ట్రంప్-మునీర్‌ల లంచ్ విషయాన్ని మోదీ ఎందకు ఖండించలేదు?, జై శంకర్ విదేశాంగ విధానం ఫెయిల్ అయ్యింది' అని రాహుల్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి పులికంటి కృష్ణారెడ్డి



పులికంటి కృష్ణారెడ్డి (జూలై 30, 1931 – నవంబర్ 19, 2007) నటుడిగా, రచయితగా, కథకునిగా, కవిగా, రంగస్థల కళాకారునిగా, బుర్రకథ కళా కారునిగా తెలుగు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోయారు. సాహిత్య పత్రికను స్థాపించి, సంపాదకత్వం వహించి, పత్రిక నిర్వహణ కోసం ఒక ముద్రణాలయాన్ని స్థాపించి, పత్రిక ద్వారా ఎందరో కవులకు, రచయితలకు ప్రోత్సాహం అందించిన ఘనత ఆయనది. జానపద వాఙ్మయం మీద, నాటకరంగం మీద ఆయనకు మంచి పట్టు కలిగి ఉండేవారు. 1931, జూలై 30 న చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం జక్కిదోన గ్రామంలో పులికంటి గోవిందరెడ్డి, పాపమ్మ దంపతులకు రైతు కుంటుంబంలో జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం జక్కిదోనలోనే సాగింది. ఉన్నత పాఠశాల విద్యకోసం తిరుపతిలోని తిరుపతి దేవస్థానం హిందూ ఉన్నత పాఠశాల (నేటి ఎస్వీ ఉన్నత పాఠశాల) లో చేరారు. ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివేటప్పుడు రైల్వే ఉద్యోగానికి ఎంపికయ్యారు. 13 సంవత్సరాల పాటు భారతీయ రైల్వేలో ఉద్యోగం చేసిన ఆయన నాటకాల మీద మక్కువతో దాన్ని వదులు కున్నారు. నాటకాలు వ్రాయడంలో, వేయడంలో ఆయన గురువు నాగేశం కాగా కవిత్వంలో ఓనమాలు నేర్పింది చేబ్రోలు సుబ్రహ్మణ్యశర్మ. ఆయన దాదాపు 200 కథలు, 60 వచన కవితలు, 5 దృశ్యనాటికలు, 6 శ్రవ్యనాటికలు, పది బుర్రకథలు, 4 సంగీత రూపకాలు, జానపద శైలిలో 43 అమ్మిపదాలు, 60 లలిత గేయాలు రాసారు. రాయలసీమ జీవన వ్యథల్ని దాదాపు 200 కథలుగా వెలువరించిన ఈయన గూడుకోసం గువ్వలు, పులికంటి కథలు, పులికంటి దళిత కథలు, పులికంటి కథావాహిని సంపుటాలను తెచ్చారు. ఇతని కథలు ఇంగ్లీషు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషలలోకి అనువదించ బడ్డాయి. తిరుపతి పరిసర ప్రాంత జనజీవనాన్ని ప్రతిబింబించే నాలుగ్గాళ్ళ మండపం ఈయనకు ఎక్కువ పేరు తెచ్చింది. ఆయన రాసిన అమ్మిపాటలు నండూరి ఎంకిపాటలకు దీటుగా నిలిచాయి. ఆయన ఎన్నో జాతీయ కవిసమ్మేళనాలలో పాల్గొని తన కవితాగానంతో శ్రోతలను మంత్రముగ్ధుల్ని చేసేవారు. ఆయన మంచి రంగస్థల నటుడిగా పేరు సంపాదించారు. నాటకర చయితగా రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ మెప్పును పొందారు. తిరుపతి లలిత కళా సమితి నాటికల పోటీలలో పలు మార్లు పాల్గొని బహుమతులు పొందారు. మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి ఆయన్ను నటనాగ్రేసరుడు అని కొనియాడారు. ఆయన బుర్రకథ గాయకుడు కూడా. కమ్మని గానంతో, చమత్కార వ్యాఖ్యానంతో సాగే ఆయన బుర్రకథలను విని మధురాంతకం రాజారాం వంటి ప్రసిద్ధులు పరవశించి పొగడ్తలతో ముంచెత్తారు. ఆయన మంచి వక్త కూడా. జానపద వాఙ్మయం మీద, నాటకరంగం మీద ఆయనకు మంచి పట్టు ఉండేది. ఆయన తిరుపతి కేంద్రంగా కామధేను అనే సాహిత్య పత్రికను కొన్ని సంవత్సరాలు సంపాదకత్వం వహించి నడిపారు. ఈ పత్రిక నిర్వహణ కోసం ఒక ముద్రణాలయాన్ని స్థాపించారు. ఈ పత్రిక ద్వారా కవులకు, ఇతర రచయితలకు ప్రోత్సాహం కలిగించారు. ఆ పత్రిక ద్వారా ఆయన చేసిన సాహిత్యసేవ గణనీయమైనది. ఆకాశవాణి, దూరదర్శన్ లలో ఆడిషన్ కమిటీ సభ్యుడిగా, సలహాదారునిగా కొంతకాలం వ్యవహరించారు. నటుడిగా, రచయితగా కవిగా పలుబిరుదులు, సన్మానాలు అందుకున్నారు. అగ్గిపుల్ల' నవలకు చక్రపాణి అవార్డు లభించింది. ఆయన రచనలపై పరిశోధనలు చేసి నలుగురు పీహెచ్‌డీ, ముగ్గురు ఎంఫిల్ పట్టాపొందారు. శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం 2005లో ఆయనను గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించింది. తన సాహితీ, కళారంగాల కృషికిగాను ఎన్నో అవార్డులు, రివార్డులు పొందిన ఆయన పులికంటి సాహితీ సత్కృతి సంస్థను స్థాపించి ఏటా సాహిత్య, కళా రంగాలలో విశేష కృషి చేసిన వారిని సత్కరించారు. ప్రముఖులపై వివిధ సందర్భాలలో పులికంటి రాసిన వ్యాసాలను పులికంటి హృదయ చిత్రాలు పేరుతో పుస్తకంగా తెచ్చారు. చిత్తూరు నుండి శ్రీకాకుళం వరకు ఏ వేదిక ఎక్కినా "రాయలసీమ చిన్నోణ్ణి రాళ్ళమద్దె బతికేవాణ్ణి – రాగాలే ఎరుగక పోయ్‌నా అనురాగానికి అందేవాణ్ణి" అంటూ గొంతెత్తి పాడి అందరి మన్ననలను అందుకున్న ప్రతిభామూర్తి పులికంటి కృష్ణారెడ్డి. తిరుపతిలో 2007 నవంబరులో జరిగిన తెలుగు భాషా బ్రహ్మోత్సవాల సందర్భంగా సన్మాన గ్రహీతల్లో కృష్ణారెడ్డి కూడా ఉన్నారు. అయితే ఆ లోపే, 2007, నవంబర్ 19 న పులికంటి కన్ను మూశారు.

# తెలంగాణ ఏర్పాటు నేపథ్యం..



1956లో భాషా ప్రాతిపదికపై రాష్ట్రాల పునర్విభజన జరిగిన అనంతరం కొన్నాళ్ళకే మళ్ళీ వేర్పాటు ఉద్యమాలు తలెత్తాయి. 1969లో మర్రి చెన్నారెడ్డి నేతృత్వంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం ఉధృత రూపం దాల్చింది. అప్పుడు ప్రత్యేక తెలంగాణ నేపథ్యంలో ఏర్పడిన తెలంగాణ ప్రజా సమితి పార్టీ 1971లో 11 లోకసభ స్థానలలో విజయం సాధించింది. ఇందిరా గాంధీ వ్యూహాత్మక చర్యల ఫలితంగా స్వార్థ రాజకీయ ప్రయోజనాల క్రమంలో తెలంగాణ ప్రజా సమితి కాంగ్రెస్ లో విలీనం అయింది. అలా విద్యార్థుల భాగస్వామ్యంతో ఉధృతంగా లేచిన తెలంగాణ ఉద్యమం నీరుగారిపోయింది. తర్వాత 2001, ఏప్రిల్ 27న కె.చంద్రశేఖర్ రావు ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు. 2009 నవంబర్ 29న తాజా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలు పెట్టిన ఆమరణ దీక్ష మలి దశ ఉద్యమంలో కీలక ఘట్టంగా నిలిచి, ఢిల్లీ పాలకుల చేత రాష్ట్ర ఏర్పాటు ప్రకటనకు మూలమైన నేపథ్యం, నివేదిక కూడా ఇచ్చాయి.స్వరాష్ట్రం కోసం 2009 డిసెంబరు 3వ తేదీన ప్రాణ త్యాగం చేసిన తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి. ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఏర్పడిన తెలంగాణ రాజకీయ ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యంలో వివిధ రూపాల ఉద్యమాలను రూపొందించారు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ వీటిలో చెప్పుకోదగినవి. చివరికి కేసీఆర్ దీక్ష ప్రారంభించిన 12 రోజులకు.. సరిగ్గా డిసెంబర్ 9.. 2009న కేంద్రం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రారంభమైందని అధికారికంగా ప్రకటించింది. ఈ నిర్ణయంపై సీమాంధ్ర ప్రాంతంలో నిరసనలు మిన్నంటి సమైక్యాంధ్ర ఉద్యమము ఏర్పాటుకు పరిస్థితులు దారితీసాయి. 2011 నుంచి తెలంగాణ ఉద్యమ నాయకత్వం "ఐక్య కార్యాచరణ సమితి" ద్వారా వివిధ రూపాలలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాలు చురుకుగా పాల్గొన్నారు. 2010లో తెలంగాణ అంశంపై శ్రీకృష్ణ కమిటిని నియమించగా ఆ కమిటి 6 ప్రతిపాదనలు చేసింది. తెలంగాణ అంతటా ఉద్యోగులు, కార్మికులు 2011లో 42 రోజుల సమ్మె చేశారు. 2013, జూలై 30న ప్రత్యేక తెలంగాణకై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేసింది. యూపీఏ భేటీలో చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు దిగ్విజయ్‌సింగ్, గులాంనబీ ఆజాద్, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్, ఆర్‌ఎల్డీ నేత అజిత్‌సింగ్, నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరుక్ అబ్దుల్లా, ముస్లిం లీగ్ నేత ఇ. అహ్మద్ తదితరులు కాంగ్రెస్ తీర్మానానికి మద్దతు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన డిమాండ్ సుమారు 60 ఏళ్లుగా కొనసాగుతున్న అంశాన్ని సమావేశంలో ప్రస్తావిస్తూ, హైదరాబాద్ రాజధానిగా పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. సీడబ్ల్యూసీ నిర్ణయాని కనుగుణంగా తెలంగాణ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. తెలంగాణను పది జిల్లాలతో హైదరాబాద్‌తో కూడిన రాష్ట్రాన్నే ఏర్పాటు చేస్తామని, పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని, ఈలోగా సీమాంధ్రలో ఎక్కడ అనుకూలంగా ఉంటుందో చూసి అక్కడే నూతన రాజధానిని ఏర్పాటు చేస్తామని, ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలను కేంద్రం తీసుకుంటుందన్నారు. సమస్యలు పరిష్కరించుకునేందుకు గాను క్యాబినెట్ సబ్ కమిటీ కూలంకషంగా చర్చించి విధి విధానాలు ఏర్పాటు చేస్తుందని తీర్మానించారు. యూపీఏ, సిడబ్ల్యూసిల్లో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన ప్రతిని కేంద్రానికి పంపిస్తామని, కేబినెట్ కమిటీ రూపొందించిన అంశాలను న్యాయశాఖకు పంపిస్తారని, ఆ తర్వాత బిల్లు రూపొందు తుందని, ఆ బిల్లును క్యాబినెట్ ఆమోదించి రాష్ట్రపతికి పంపిస్తామని పేర్కొన్నారు. 2013 జూలై 31 న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని కాంగ్రెస్ పార్టీ ప్రకటించడంతో, సమైక్యాంధ్ర ఉద్యమం మరల రగిలింది. నాటి కాంగ్రెస్ ఎంపీలు ఎంపీలు గుత్తా సుఖేందంరెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రాజయ్య, డాక్టర్ వివేక్ తదితరులు, పార్లమెంటు సమావేశాల్లో సోనియా గాంధీ సమక్షంలోనే తీవ్ర ఆందోళనలు చేశారు. 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రి మండలి ఆమోదించింది. 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభ ఆమోదం లభించింది. ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించింది. 2014 జూన్ 2 న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించింది. కేసిఆర్ నేతృత్వంలోని తెరాస తొలి మలి ప్రభుత్వాలు ఏర్పాటు చేయగా, ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం హస్తగతం చేసుకుని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో మూడవ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోంది.

# రాజాసింగ్ దారి ఎటు వైపు...

తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపుగా గోషామహల్ నియోజక వర్గ బీజేపీ ఎమ్మెల్యే తిండోళి రాజాసింగ్ రాజీనామా చేశారు. జూన్ 30, 2025న తన పదవికి, పార్టీకీ రాజీనామా చేస్తున్నట్టు వెల్లడించిన ఆయన ఈ ప్రకటనతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపారు. ఎన్నో దశాబ్దాలుగా హిందుత్వ ఉద్యమానికి గొంతుకగా నిలిచిన ఆయన పార్టీకి గుడ్ బై చెప్పడం పలు రాజకీయ వ్యాఖ్యానాలకు దారి తీసింది. ఈ నిర్ణయానికి కారణాలు, దాని రాజకీయ పరిణామాలు, బీజేపీలో కనిపిస్తున్న అంతర్గత సంక్షోభ లక్షణాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. రాజీనామా లేఖలో ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ముఖ్యంగా బీజేపీ తెలంగాణ శాఖకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచందర్ రావు నియామకాన్ని ఆయన విమర్శించారు. ఈ నియామక ప్రక్రియలో తనతో సంప్రదించక పోవడమే కాకుండా, పార్టీ అనుసరిస్తున్న మారుతున్న ధోరణులు కార్యకర్తల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. "ఇది పార్టీ వ్యతిరేక చర్య కాదు... బలహీనతలను ప్రశ్నించే స్వరూపం" అని లేఖలో స్పష్టంగా రాసారు. తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హిందుత్వ మార్గానికి అనుగుణంగా కొనసాగుతానని ప్రకటించినప్పటికీ, రాష్ట్రంలో పార్టీ నడుస్తున్న మార్గం తన భావజాలానికి విరుద్ధమని వెల్లడించారు. బీజేపీ జాతీయ నాయకత్వం ఈ రాజీనామాను తీవ్రంగా తీసుకుంది. మరుసటి రోజే పార్టీ శాసన శాఖాపరమైన నైతిక నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్టు అభిప్రాయ పడుతూ, రాజాసింగ్‌పై తాత్కాలిక నిషేధం విధించింది. ఇది పార్టీకి పలు మాధ్యమాల్లో దెబ్బతీసిన పరిణామంగా నిలిచింది. కేంద్రానికి అత్యంత సమర్పితంగా ఉండే మిత్ర పక్షాల్లో ఇలాంటి స్వతంత్ర వ్యాఖ్యలు, తిరుగు బాట్లను సహించ బోమని స్పష్టంగా పేర్కొంది. ఈ చర్య బీజేపీలో భిన్న స్వరాలకు స్థానం ఉందా అన్న చర్చకు దారితీసింది. తెలంగాణ బీజేపీలో ఈ పరిణామం పట్ల స్పందనలు మిశ్రమంగా ఉన్నాయి. ఒక వర్గం నేతలు రాజాసింగ్‌ను నైతికంగా సమర్థించగా, మరొక వర్గం మాత్రం ఇది పార్టీకి అవమానకరంగా మిగిలిందని అభిప్రాయ పడింది.

# మానవతా బంధాలకు నీరాజనాలు

స్నేహం... ఓ చిన్న మాట. కానీ, ఆ మాట వెనుక అంతులేని అనుబంధం, అవ్యాజమైన ప్రేమ, నిస్వార్థపు భావన, ఆప్యాయత, ఆదరణ, ఓటమి సమయంలో అండగా నిలిచే బలం ఉన్నాయి. మనిషి జీవన యాత్రలో కలిసే అనేక సంబంధాల మధ్య, స్నేహబంధం ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంటుంది. ఈ బంధాన్ని గౌరవించేందుకు, అందులోని విలువలను చాటేందుకు, ప్రతి సంవత్సరం జూలై 30న అంతర్జాతీయ స్నేహ దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటారు. ఈ దినోత్సవానికి పురాతన చరిత్ర ఉన్నదను కోవలసిన అవసరం లేదు. అయితే, ఈ భావన మాత్రం ఎంతో పాతది. మానవ సమాజం ప్రారంభమైన నాటి నుంచి అనుబంధాలు, మానవ సంబంధాలు, సహజ మిత్రత్వం మానవత్వ నిర్మాణానికి మూలాధారంగా నిలిచాయి. అయితే ఈ భావనకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావడంలో ప్రముఖ పాత్ర వహించిన వ్యక్తి డాక్టర్ రామోన్ ఆర్టెమియో బ్రాచో. ఆయన 1958లో పారాగ్వే దేశంలో "విశ్వ స్నేహ క్రూసేడ్" ఉద్యమాన్ని ప్రారంభించారు. స్నేహాన్ని ఓ సామాజిక శాంతి సాధనంగా చూడాలన్న ఆయన ఆశయం ప్రపంచ దేశాలకు ప్రభావితం చేసి, చివరకు ఐక్యరాజ్య సమితి 2011లో జూలై 30వ తేదీని "అంతర్జాతీయ స్నేహ దినోత్సవం"గా అధికారికంగా ప్రకటించింది. అంతర్జాతీయ స్నేహ దినోత్సవం యొక్క మూల భావన "స్నేహాన్ని ఓ మానవ సంబంధంగా కాక, మానవతా దృక్పథంగా చూడాలి" అన్నది. ఈ రోజు ప్రపంచ దేశాలన్నీ తమ తమ సంస్కృతుల ప్రకారం ఈ దినోత్సవాన్ని జరుపు కుంటున్నాయి. కొన్ని దేశాల్లో, ముఖ్యంగా భారత దేశంలో, ఆగస్టు నెల మొదటి ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేగా నిర్వహించడం విశేషం. విద్యార్థులు, యువత ఈ రోజు స్నేహ బంధాలను పటిష్ఠం చేసుకునే ప్రయత్నం చేస్తారు. ఫ్రెండ్ షిప్ బ్యాండ్లు, గిఫ్ట్‌లు, సందేశాలు, సోషల్ మీడియా పోస్ట్‌లు –ఇవన్నీ ఈ రోజు భాగమైన అంశాలు. అయితే ఈ ఉత్సవానికి ఉన్న లోతైన అర్థం అలాంటి బయటి ఆకర్షణల కన్నా మరింత బలమైనది. మానవ సంబంధాలు – ముఖ్యంగా స్నేహ బంధాలు – మన ఆరోగ్యాన్ని, మన మనోధైర్యాన్ని, మన భావోద్వేగ స్థితిని ప్రభావితం చేస్తాయి. అనేక వైద్య పరిశోధనలు దీన్ని ధృవీకరించాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, నమ్మదగిన స్నేహితుల ఉనికి మనలో ఒత్తిడిని తగ్గించడమే కాక, జీవన నిబద్ధతను పెంచుతుంది. డిప్రెషన్, ఆత్మహత్యల ఊహ వంటి మానసిక సమస్యలను తగ్గించడంలో గాఢమైన మైత్రీ బంధాలు గొప్ప పాత్ర పోషిస్తాయి.స్నేహం యొక్క తాత్వికతను అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తే, ఇది మనిషి మానసిక పురోగతికి మార్గం. ఇది ఒక మనిషిని మరొకరిని అర్థం చేసుకునే స్థాయికి చేర్చుతుంది. మన భిన్నతల్ని అంగీకరించేందుకు ప్రేరణ ఇస్తుంది. ఇందులో లాభనష్టాల లెక్కలు ఉండవు. బదులుగా దయ, కనికరం, సహనంతో కూడిన బంధం ఉంటుంది. ఇలాంటి స్నేహ బంధానికి మన భారతీయ సంస్కృతిలో అత్యున్నత స్థానం ఉంది. వేదాలలో "మిత్రస్య చక్షుః" అనే శ్లోకం ద్వారా, సమస్త జీవ జాలాన్ని మిత్రంగా చూడాలన్న తత్వాన్ని ప్రతిపాదించారు. మహా భారతంలో కృష్ణుడు అర్జునుడికి స్నేహితుడిగా మారడమే కాక, గురువుగా, మార్గదర్శిగా, రథ సారథిగా మారాడు. అదే సందర్భంలో కర్ణుడు – దుర్యోధనుడు మధ్య ఉన్న నిబద్ధతా ఆధారంగా, నమ్మకంతో కూడిన స్నేహానికి గుర్తుగా నిలిచింది. రామాయణంలో హనుమంతుడు రాముని పట్ల చూపిన భక్తి, మమకారం – ఇవన్నీ స్నేహానికి ఆదర్శ రూపాలు. ఇక బౌద్ధ ధర్మంలో "మైత్రి" అనే భావన శత్రుత్వ నిర్మూలనకు మార్గంగా చెప్పబడింది. అహింసా, సమభావం, క్షమ అనే దృక్పథాలు మైత్రికి చిత్తశుద్ధిని కలిగిస్తాయి. జైన సిద్ధాంతాల లోనూ, గురునానక్ బోధనల లోనూ మిత్రతకు ఉన్న ప్రాధాన్యత ఎంతో గొప్పది. ఈ ఆధునిక యుగంలో మనకు వందలాది ఫోన్ నెంబర్లు ఉంటాయి. వేలాది సోషల్ మీడియా ఫాలోవర్లు ఉంటారు. కానీ నిజంగా మన హృదయాన్ని అర్థం చేసుకునే వ్యక్తి మాత్రం అరుదైనవారే. సాంకేతికత మన మధ్య భౌతిక దూరాలను తగ్గించినప్పటికీ, మన మధ్య హృదయ దూరాలను పెంచింది. మనం మాట్లాడే మాటలు ఎక్కువైనప్పటికీ, మనం పంచుకునే భావనలు తగ్గి పోయాయి. ఇదే సమయంలో – మనం ఈ అంతర్జాతీయ స్నేహ దినోత్సవాన్ని – మన మధ్య ఉండే అవ్యక్తమైన బంధాలను పునః స్థాపించేందుకు, బలపరిచేందుకు ఉపయోగించు కోవాలి. ప్రపంచంలో ఎన్నో సంఘటనలు, మానవతా విషాదాలు మనకు చెబుతున్న విషయమేమిటంటే – స్నేహం లేని జీవితం రోబో లాంటి జీవితం. అల్లాహాబాద్ రైల్వే స్టేషన్‌లో కుప్పకూలి మృతి చెందిన ఓ వృద్ధుని పక్కన నెలల పాటు కలిసి జీవించిన మిత్రుడు కన్నీటి సందేశమై నిలిచిన ఉదంతం, పదేళ్ల జైలుశిక్ష అనుభవించిన వ్యక్తికి బయటపడి ఎదురైన తొలి పలకరింపు పాత మిత్రుడి నుంచే రావడం –ఇవన్నీ జీవితంలో స్నేహం యొక్క ప్రాధాన్యాన్ని నిలువెత్తు నిరూపించే సంఘటనలే. ఈ దినోత్సవాన్ని సందర్భంగా ప్రతి ఒక్కరూ ఆత్మ శోధన చేసుకోవాలి – మన స్నేహితులకు చివరిసారి మనం నిజమైన కృతజ్ఞత ఎప్పుడిచ్చాము? వారికి అవసరమై ఉన్నప్పుడు మనం ఎక్కడ ఉన్నాం? మన జీవన ఒత్తిడుల్లో మరిచి పోయిన మిత్ర బంధాలను తిరిగి కనుగొనడానికి ఈ రోజు ఒక అవకాశంగా మారాలి. ఒక చిన్న సందేశం, ఒక పాత ఫోటోను షేర్ చేయడం, ఒక హఠాత్ కాల్ – ఇవన్నీ మన బంధాలను తిరిగి వెలిగించ గలదు. మనుషుల మధ్య ద్వేషాన్ని తగ్గించాలంటే, మానవతా విలువలను నిలబెట్టాలంటే – మిత్రతను మన సంస్కృతిలో భాగంగా మార్చాలి. ఒక మంచి స్నేహితుడిని పొందడం అదృష్టం మాత్రమే కాదు, ఆ సంబంధాన్ని నిలబెట్టడం మన బాధ్యత. అట్టడుగు వర్గాల నుంచి, ఉన్నత పదవుల్లో ఉన్నవారిదాకా – ఈ రోజు ప్రతి ఒక్కరిలో ఒక గుర్తింపు కలిగించాలి – స్నేహం ఒక అవసరం మాత్రమే కాదు, మనుషుల మధ్య శాశ్వత శాంతికి నాంది. ఈ రోజు మనందరికీ ఒక పిలుపు. మనం కలుసుకున్న ప్రతి ఒక్కరి జీవితం మన వల్ల ఆనందంగా మారితే, అదే స్నేహానికి నిండు అర్థం. మానవతను నిలబెట్టే మార్గం ఇదే. ప్రేమ, సహనం, అవగాహన – ఇవన్నీ కలిసే రూపమే స్నేహం. ఈ రోజు అందరికీ ఒక మధురమైన గుర్తుగా, ఒక స్ఫూర్తిగా నిలవాలి.స్నేహం ఉన్న చోటే జీవితం ఆశాజనకంగా మారుతుంది. ఆ బంధాన్ని మరువకండి – మానవతా విలువలను ఆప్యాయంగా నిలబెట్టండి.

# ఆగస్టు 1న కామ్రేడ్ కృష్ణమూర్తి వర్ధంతి

**భూభారతి - భూ సమస్యలను పరిష్కరిస్తుందా చర్చా వేదిక ను జయప్రదం చేయండి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం**

**భువనగిరి, జూలై 29( ప్రభాత సూర్య )** భాంచన్ దొర నీకాళ్ళ మొక్కుతానన్న బక్కజిక్కిన పేదలతో బంధుకూలు పట్టించి దొరలను, జాగిరి దారులను తరిమి కొట్టి దున్నేవాడికి భూమిని పంచి వేలాది గ్రామాలను, ప్రజలను విముక్తి చేసిన నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 19వ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 1వ తేదీన సుందరయ్య భవన్, భువనగిరిలో "భూభారతి - భూ సమస్యలను పరిష్కరిస్తుందా "లిఅనే అంశంపై తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చర్చా వేదిక " లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బొల్లు యాదగిరి, కొండమడుగు నర్సింహ్మ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆనాడు కృష్ణమూర్తి భూమిలేని పేదలందరికీ భూమి దక్కాలని పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి పోరాడి భూమి పంచినాడని అన్నారు. నేడు పాలకులు చట్టాల్లో అనేక మార్పులు తెచ్చి మళ్ళీ భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు. నేటికి నూటికి 50% పైగా పేదలకు సెంటు భూమి లేని వారు అన్నారని వారు ఆవేదన వెలిబుచ్చారు. ఉండడానికి ఇల్లు లేదు, దున్నుకొని జీవించడానికి సాగు భూమి లేదు, చనిపోతే బొంద పెట్టడానికి కూడా ఆరడుగుల స్థలముకు నోచుకోని నిరుబాగ్య నిరుపేదలు వేలాది మంది ఉన్నారని వీరందరికీ ప్రభుత్వాలు మిగులు భూములు పంచాలని డిమాండ్ చేశారు. ఈ చర్చా వేదిక సందర్భంగా పేదలు సాగు చేసుకుంటున్న ప్రభుత్వ భూముల పట్టాల ఇవ్వాలని, జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని



చర్చిస్తామని ఈ చర్చావే ప్రజాసంఘాల బాధ్యులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , కవులు, కళాకారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా యాదగిరి, నర్సింహ కోరారు.

## ఉదయాన్నే కాలినడకన... పట్టణ అభివృద్ధి పనులు పరిశీలన

**-చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాంరెడ్డి**




**చౌటుప్పల్.జులై 29. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి మంగళవారం ఉదయాన్నే లేచి చౌటుప్పల్ పట్టణంలో కాలినడకన పలు కాలనీలను సందర్శించి పట్టణ అభివృద్ధి పనులు పరిశీలించారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో మున్సిపల్ కార్మికుల హాజరు పట్టికను ఆయన పరిశీలించారు. ఉదయనే విధులకు హాజరైన మున్సిపల్ కార్మికులను పలకరించి వారి అవసరాలను, ఇబ్బందులు,సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాధాన కూడలి అయిన తంగడిపల్లి,లింగోజి గూడెం, లింగారెడ్డి గూడెం లలో పనిచేసే కార్మికుల హాజరు పట్టికను పరిశీలించి క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని ఆదేశించారు. అదే విధంగా పారిశుధ్య పనులను పర్యవేక్షించి రోడ్లు,మోరీలు, శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఈనెల 26వ తేదీ శనివారం తాళ్ళసింగారం నుండి అమ్మ నాన్న ఆశ్రమం వరకు రోడ్డు ఇరువైపులా నాటిన మొక్కలను ఆయన పరిశీలించారు. అనంతరం 18 వార్డులోని పైలాన్ పార్క్ ముందు ఉన్న డబ్బాలను, మట్టి కుప్పలను తొలగించి సందర్శకులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పార్క్ సిబ్బందికి సూచించారు.

## మాదాపూర్ ప్రాంతాల్లో కార్డెన్ అండ్ సెర్చ్....





మాదాపూర్ ప్రభాత సూర్య :: పోలీసులు సమస్యాత్మక ప్రాంతాల్లో మాదాపూర్ పరిధిలో నీ సిద్ధిక్ నగర్, అంజయ్య నగర్,లో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి పలు బెల్టు షాపులను గుర్తించి మద్యం బాటిళ్ళతో పాటు పలు వాహనాలు, సిలిండర్లను స్వాదీనం చేసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇందులో డిసిపి వినీత్, అడిషనల్ డిప్యూటీ కమీషనర్ ఉదయ్ రెడ్డితో పాటు మాదాపూర్ ఇన్స్పెక్టర్ కృష్ణ మోహన్, 11 మంది ఇన్స్పెక్టర్లు, 25 మంది ఎస్సైలు పాల్గొని తనిఖీల్లో భాగంగా అక్రమంగా నడుపుతున్న 4 బెల్ట్ షాపులను గుర్తించి 1.20 లక్షల విలువైన పలు బ్రాండ్లకు చెందిన మద్యం సీసాలను స్వాదీనం చేసుకున్నారు. రూ. 1 లక్షల విలువైన ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నారు. 21 పెద్ద సిలిండర్లతో పాటు 20 చిన్న సిలిండర్లు స్వాధీనం చేసుకోగా చట్టవ్యతిరేకంగా ఎల్పిజి గ్యాస్ను రీఫిల్ చేస్తున్న 3 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఇందులో భాగంగా గడువు ముగిసిన మొత్తం 48. ద్విచక్ర వాహనాలు, ఓ ఆటో ను స్వీధీనం చేసుకున్నారు. మొత్తం 80 మందిని పాపిలాన్ పరికరంతో తనిఖీ చేయగా, ఆస్తి నేరానికి పాల్పడిన ఒక నేరస్తుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేసిన వారిలో ఉన్నతాధికారులతో పాటు 10 మంది ఏఎస్సైలు, 80 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 40 మంది స్పెషల్ పార్టీ స్పెషల్, 83 మంది బెటాలియన్, 10 మంది సిసిఎస్, 10 మంది ఎస్టి, 10 మంది ఏహెచ్ఐటియు, 12 మంది డబ్ల్యూపిసిఎస్ కలిపి మొత్తం 250 మంది కార్డెన్ అండ్ సెర్చ్ లో పాల్గొన్నారు.

# ఘనంగా నాగుల పంచమి వేడుకలు





**చౌటుప్పల్. జులై 29. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నాగుల పంచమి సందర్భంగా మంగళవారం మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాగదేవతకి భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకములు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా నాగదేవత విగ్రహ దాతలు దండ అరుణ్ కుమార్ హిమబిందు దంపతులు నాగదేవత విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు పెద్ది కిషోర్ శర్మ భక్తులతో పూజలను చేయించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త గుర్రం వెంకటేష్ , వర్కాల వెన్నెల రవి గౌడ్ తూర్పాటి నరసింహ, పెద్ద ఎత్తున మహిళ భక్తులు పాల్గొన్నారు. చౌటుప్పల్ పైలాన్ పార్కులో.... చౌటుప్పల్ కేంద్రంలోని 18 వ వార్డులోని పైలాన్ పార్కులో నాగుల పంచమి వేడుకలను వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్, కాలనీ మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాగుల పంచమి సందర్భంగా పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావ్య, వాణి, శ్రీజ, భవాని, సబిత, అనూష, నిరూప,కాసోజు సుజాత, నవీన్ కుమార్, ఆంజనేయ చారి, ముత్యాలు కాసోజు, సాయి లక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీ శ్రీ అభయాంజనేయ స్వామి శివ పంచాయతన ఆలయంలో పునరుద్ధరణ పనులు చెట్ల కొమ్మల తొలగింపు

**ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపనకు సన్నాహాలు**

**గండిపేట్ : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్, ఆదర్శ కాలనీ స్థానికంగా ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం (పంచాయతన ఆలయం) ప్రాంగణంలో మంగళవారం కీలకమైన పునరుద్ధరణ పనులు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో, ముఖ్యంగా ధ్వజస్తంభం సమీపంలో పెరిగిపోయిన చెట్ల కొమ్మలను జీహెచ్ఎంసీ సిబ్బంది యుద్ధప్రాతిపదికన తొలగించారు. విటి వల్ల సూర్య కిరణాలు శివాలయం గర్భగుడిలో పడుతుంది. అలాగే ఈ పనులు ధ్వజస్తంభ శిఖరం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమానికి మార్గం సుగమం చేస్తున్నాయి. ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన – ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఆలయ ధ్వజస్తంభం శిఖరాన్ని పునఃప్రతిష్ఠాపన చేయడం అనేది హిందూ ఆలయ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైన, ముఖ్యమైన ఘట్టం. ధ్వజస్తంభం అనేది దేవాలయానికి ఒక దిక్సూచి వంటిది. ఇది దేవాలయానికి వచ్చే భక్తులను ఆహ్వానిస్తూ, ఆ ప్రాంతంలో దైవిక శక్తి ప్రసరణకు కేంద్రంగా నిలుస్తుంది. పురాణాల ప్రకారం, ఉంటుంది, ఇది భౌతిక ప్రపంచం నుండి ఆధ్యాత్మిక మార్గం వైపు భక్తులను నడిపిస్తుందని నమ్మకం. శిఖరం పునఃప్రతిష్ఠాపన ద్వారా ఆలయానికి మరింత పవిత్రత, శక్తి చేకూరుతాయని భక్తులు విశ్వసిస్తారు. శ్రావణ మాసంలో ప్రత్యేక కార్యక్రమం ఈ ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం పవిత్రమైన శ్రావణ మాసంలో జరగనుంది. ఈ



మాసం శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైనదిగా భావిస్తారు. ఈ కాలంలో ఆలయాల్లో, ఇళ్లలో ప్రత్యేక పూజలు, వ్రతాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు . శివారాధనకు, ఇతర శుభకార్యాలకు శ్రావణ మాసం ఎంతో అనువైనది. ఈ మాసంలోనే వరలక్ష్మి వ్రతం, శ్రీకృష్ణ జన్మాష్టమి వంటి పండుగలు కూడా వస్తాయి. అటువంటి పవిత్రమైన మాసంలో ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన జరగడం ఆలయానికి, భక్తులకు మరింత శుభదాయకం కానుంది.ఆలయ అభివృద్ధి పట్ల వారి నిబద్ధతను తెలియజేస్తుంది. చెట్ల కొమ్మల తొలగింపుతో ఆలయ ప్రాంగణం మరింత విశాలంగా, పరిశుభ్రంగా మారింది. భక్తులు ఎలాంటి ఆటంకాలు లేకుండా రాబోయే కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వీలు కలుగుతుంది. ధ్వజస్తంభ శిఖర పునఃప్రతిష్ఠాపన తేదీ, ఇతర కార్యక్రమాల వివరాలను ఆలయ కమిటీ త్వరలో వెల్లడించనుంది. ఈ కార్యక్రమంలో సంగ్గిశెట్టి లక్ష్మణ్, దాస బాలరాజ్, దసపతి రాజు ఏర్వ కుమారస్వామి, అదేట్ల నరేష్, ఏంగళి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టి ఈ ఈ 1104 సర్వసభ్య సమావేశం




**నల్గొండ జులై 29 ప్రభాత సూర్య** నల్గొండ జిల్లా కేంద్రంలోని మంగళవారం పట్టణంలోని రత్న ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ 90 వ దశకంలో ప్రారంభమైన ఏపీ ఎస్ ఈ బి సంస్థను డిస్కం కంపెనీలుగా విడగొట్టి అనంతరం జరిపిన లోపాభిష్ఠ ట్రై పార్ట్ అగ్రిమెంటు సందర్భంగా జరిగిన ప్రైవేటీకరణ దుశ్చర్యలను 1104 యూనియన్ ఒంటరి పోరాటంతో సమర్థంగా ఎదుర్కొన్న ఫలితంగానే నేటికీ ప్రభుత్వ రంగంగా విద్యుత్ రంగం కొనసాగుతుందన్నారు. ఏదైనా మేలు విద్యుత్ ఉద్యోగులకు జరుగుతుంది అంటే అది కేవలం 1104 ఉద్యమ పోరాట ఫలితమేనని తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రాంత విద్యుత్ ఉద్యోగులుగా 1104 ఆధ్వర్యంలో మన వానిని మనం గట్టిగా వినిపించామని, అందులో నల్లగొండ విద్యుత్ ఉద్యోగుల పాత్ర గర్వనీయమైనదని కొనియాడారు. అనంతరం టి యు టీ ఎఫ్ నామకరణంతో ప్రారంభమైన కాంట్రాక్టు కార్మికుల ఉద్యమంలో పెద్దన్న పాత్రను అత్యంత సమర్థవంతంగా పోషించామని ఆ ఫలితంగానే ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి సంస్థలో విలీనం అంటూ ప్రకటన చేసిందన్నారు తథానంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆర్టిజన్ నామకరణం, ప్రత్యేక ఒప్పందం, విధివిధానాలు పొందుపరిచారని లోప భూష్టమైన విధివిధానాలను పున పరిశీలన చేయాలని ఒక సంస్థలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఒకే రకమైన సర్వీస్ రూల్స్ ని అమలు పరచాలని 8 సంవత్సరాలుగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్న సంఘం 1104 అని తెలిపారు.అనంతరం అధ్యక్ష, కార్యదర్శులుగా టీ.జైపాల్ రెడ్డి య న్.వెంకటయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, అడిషనల్ సెక్రటరీ లుగా టీ.శ్రీనివాసులు, ఎల్.సీతారాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి సాయిబాబు, డివిజన్ సలహాదారుడు రెడ్డి మల్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్ పై బీజేపీ వైఖరి స్పష్టం చేయాలి

**-సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య**




**చౌటుప్పల్.జులై 29. ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం విస్తృత స్థాయి సమావేశంను చౌటుప్పల మున్సిపాలిటీ లోని లింగారెడ్డి గూడెం ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించారు.సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోశిక స్వామి జెండా ఆవిష్కరణ చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలలో 42 బిసి రిజర్వేషన్ అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పై స్పష్టత ఇవ్వకుండా నాన్చుడు ధోరణిని తో తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తుందన్నారు. తక్షణమే బీసీ రిజర్వేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ పై రాష్ట్రంలోని అఖిలపక్షాల పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి బిసి రిజర్వేషన్ సాధనకై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అన్నారు. సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదం లో నేటికీ 50 మంది మరణించినప్పటికీ కుటుంబాలకు అందవలసిన ఆర్థిక సహాయం నేటికీ అందలేదని అన్నారు. తక్షణమే ప్రభుత్వం బాధ్యత వహించి వారి కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ సమావేశ కార్యక్రమంలో సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టు పెళ్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరు మల్లేశం, జనీ గల పెంటయ్య, బూర్గు కృష్ణారెడ్డి, దాసరి పాండు, గుంటోజు శ్రీనివాస చారి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్,రాగిరి కిష్టయ్య, అవ్వారీ రామేశ్వరి, ఆదిమూలం నందీశ్వర్, భోయ యాదయ్య, పల్లె మధు, బత్తుల దాసు, తిగుల్ల శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయనగర్ లో సమస్యల పరిష్కారానికి వీడెం రమేష్ చొరవ



**గండిపేట్ : సూర్య ప్రతినిధి** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ మార్కండేయనగర్ లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడం రమేష్ అన్నారు. మంగళవారం స్థానికంగా వీధిదీపాల సమస్యలను ప్రజలు ఎదుర్కోవడంతో ఆయన నూతన వైరింగ్ పనులను ఆయన చేయించారు. గత 15 రోజులుగా వెలుగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తెస్తే పరిష్కరించడం జరుగుతుందని వివరించారు.

## నాగులపంచమి పూజలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఉషారాణి



**గండిపేట్, : సూర్య ప్రతినిధి** నాగుల పంచమిని పురస్కరించుకొని మహిళలతో కలిసి నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని నార్సింగి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. నాగుల పంచమి సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు పుట్టల వద్ద నాగేంద్ర స్వామికి పూజలు చేసేందుకు క్యూ కట్టారు. ఈ మేరకు ఉషారాణి భక్తులతో కలిసి పాల్గొని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నాగేంద్రస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

## మర్రిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిపిఓ



**పంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులు తనిఖీ**

**పంచాయతీ కార్యదర్శి కి పలు సూచనలు**

**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం లోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని (డిపిఓ) జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. డంపింగ్ యార్డ్, క్రీడా ప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామాన్ని పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలోని పలు రికార్డులను ఆయన తనిఖీ చేశారు. అనంతరం డిపిఓ వెంకయ్య మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా అంటు వ్యాధులు ప్రబలకుండా మురుగు కాలువలు స్కూల్ హాస్టల్ జనసంచార పరిసర ప్రాంతాల్లో బ్లీచింగ్ వేయాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. గ్రామపంచాయతీ ఆస్తులను నిరంతరం పర్యవేక్షించాలని అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీ ఓ రవికుమార్ పంచాయతీ కార్యదర్శి యూసుఫ్ పాల్గొన్నారు...

## చౌటుప్పల్ కేజీబీవీ లో సీట్లకు స్పాట్ అడ్మిషన్స్

**-కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కంది భవాని**




**చౌటుప్పల్.జులై 29. ప్రభాత సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025- 26 సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరంలో చదవడానికి పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కంది భవాని తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 10, బైపీసీలో 2 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి పూర్తి చేసిన ఆసక్తిగల విద్యార్థినీలు చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని కేజీబీవీ బాలికల విద్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని మంగళవారం పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.

# సంస్థాన్ నారాయణపురం మండల జడ్పిటిసితో పాటు మెజారిటీ ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుంటాం

-బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా గంగిడి మనోహర్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపురం, జూలై 29( ప్రభాత సూర్య ):** భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల సమావేశం మండల కేంద్రంలోని జై హింద్ ఫంక్షన్ హాల్ లో ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి డా గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెంది,ప్రజలలో పూర్తిగా వ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్ పార్టీ గత 20 నెలలుగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ఆ నెపాన్ని బీజేపీ మీద నెట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆయన అన్నారు బిజెపి పూర్తిగా బీసీల పక్షపాతి అని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఒక బీసీని ప్రధానమంత్రిగా చేసిన పార్టీ అని,రాష్ట్రపతిని చేసే అవకాశం వచ్చిన రెండుసార్లు ఎస్సీ, ఎస్టీలను రాష్ట్రపతిగా చేసిన పార్టీ అని కేంద్ర క్యాబినెట్లో 65% ఎస్సీ ఎస్టీ బీసీలను కేంద్ర మంత్రులుగా చేసిన పార్టీ అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు,తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో కేవలం ఇద్దరంటే ఇద్దరే బీసీలను మంత్రులుగా చేసిన బీసీ ద్రోహుల పార్టీ కాంగ్రెస్ అని ఆయన అన్నారు ఇవాళ రాజు గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలోని కార్యకర్తల ఉత్సాహాన్ని చూస్తుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నారాయణపురం మండలంలోని అత్యధిక ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకుని ఎంపీపీని కైవసం చేసుకుంటామని జెడ్పిటిసిని కూడా గెలుచుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి,స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జి రమణ గోని శంకర్,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చుబోయిన దేవేందర్ యాదవ్,ఓబిసిరాష్ట్ర మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,భాస్కర నరసింహ మండల ప్రధాన కార్యదర్శిలు బండమీది కిరణ్, చిలువేరు వెంకటేష్,మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి, కట్కూరి లక్ష్మి వెంకటేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,కార్యదర్శిలు




జక్కర్తి నరసింహ మర్రి లక్ష్మీనరసింహ, కోడూరు బీరప్ప,జర్పుల వినోద్ కుమార్ జిల్లా నాయకులు జక్కర్తి బిక్షపతి నందగిరి జగత్ కుమార్, ఆత్కూరి రాములు,సురపల్లి జవహర్, ఉప్మాగుల గిరిబాబు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ,హాథిరాం నాయక్,సుర్వి లింగస్వామి గౌడ్, ఎలిమినేటి రాజేందర్ రెడ్డి,శక్తి కేంద్రాల ప్రబారీలు,ప్రముఖ్ లు బూత్ అధ్యక్ష,కార్యదర్శులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మర్రిగూడ గ్రామ భారతి ఆవాసాన్ని సిడిపిఓ తనిఖీ

ఆవాస రికార్డులు వంటగది సామాగ్రి పరిశీలన



**ప్రభాత సూర్య ప్రతినిధి, (మర్రిగూడ):** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలంలోని గ్రామ భారతి ఆవాసాన్ని సిడిపిఓ సక్కుబాయి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆవాసంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పాలు, గుడ్లతో పాటు, రికార్డులు, వంటగది, సామాగ్రిని తనిఖీ చేశారు. అనంతరం కేంద్రంలోని సమస్యలపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మెనూ ప్రకారం కేంద్రంలో భోజనం ఏర్పాటు చేయాలని సిడిపిఓ సూచించారు.ఆవాసంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు అందజేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో పిఓ తేజశ్రీ, పార్వతి, సూపర్వైజర్ యశోద, నిర్వాహకులు జగత్ రెడ్డి, గోలి కిరణ్, పోలే సంజయ్, శ్రీహరి పాల్గొన్నారు..

## మంత్రి జూపల్లి కృష్ణారావు కి ఎస్సీ రిజర్వేషన్ పై మెమోరండం అందజేసిన ముత్యాల నర్సింగరావు

సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని కోరిన గోపి రజక



**హైదరాబాద్, జూలై 29( ప్రభాత సూర్య):** ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే కులం దేశవ్యాప్తంగా ఒకే వృత్తి చేస్తున్న రజక కులానికి ఒకే రిజర్వేషన్ ఉండాలి కాని భిన్న రిజర్వేషన్లు ఉండటం చాలా బాధాకరమని గోపి రజక అన్నారు. హైదరాబాద్ సెక్రటేరియట్ లోని మంగళవారం తన చాంబర్లో ప్రొహిబిషన్, ఎక్సైజ్ ,టూరిజం కల్చరల్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ని మర్యాద పూర్వకంగా కలిసి మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య,మాదరబోయిన నర్సయ్య. ఈసందర్భంగా ముత్యాల నర్సింగరావు మాట్లాడుతూ 2016 డిసెంబర్ 26న అసెంబ్లీలో రజకుల ఎస్సీ రిజర్వేషన్ అంశంపై అసెంబ్లీలో మాట్లాడిన ఎనుముల రేవంత్ రెడ్డి నేడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు కావున అసెంబ్లీలో బిల్లు పెట్టే విధంగా తమరు చొరవ తీసుకోవాలని మంత్రి జూపల్లి కృష్ణారావు ని ముత్యాల నర్సింగరావు కోరారు. మంత్రివర్యులు స్పందిస్తూ మెమోరండంలోని అన్ని విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు.

## కవి బుక్కా సత్యనారాయణకు ఘన సన్మానం



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** డాక్టర్ సి నారాయణరెడ్డి 94వ జయంతిని పురస్కరించుకొని నిన్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర ఉన్న అమరవీరుల స్థూపం దగ్గర ఆయన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవలనే డాక్టరేట్ పురస్కారం పొద్దున కవి రచయిత నంది అవార్డు గ్రహీత డాక్టర్ బి.సత్యనారాయణ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వికాస సమితి జిల్లా కమిటీ సభ్యులు విద్యావంతుల వేదిక సభ్యులు తెలంగాణ చైతన్య వేదిక సభ్యులు ఉపాధ్యాయులు ఇతర మేధావులు కవులు రచయితలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భగ్గుమన్న విభేదాలు




కాంగ్రెస్ లో రెండు వర్గాల బహాబహీ
బట్టబయలైన అంతర్గత కుమ్ములాట
సమన్వయ లోపంతో ఒకపై ఒకరు దూషణ
తెరపైకి వచ్చిన పాత కొత్త పంచాయతీ
అబ్జర్వర్ ముందే దూషణల పర్వం
కాంగ్రెస్ సమావేశానికి వేదికైన ప్రభుత్వ కార్యాలయం

**వనపర్తి ప్రభాత సూర్య ప్రతినిధి:** కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాట మళ్లీ తెరపైకి వచ్చింది. మంగళవారం జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమంలో భాగంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం! నిర్వహించారు. రాష్ట్ర అబ్జర్వర్ కిరణ్ మగ బసవ ఈ సమావేశానికి ముఖ్య అధితిగా హాజరైయ్యారు. అందుకోసం ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి రోడ్లు, భవనాల శాఖ ప్రభుత్వ కార్యాలయం వేదికగా మారడం విస్మయానికి గురి చేసిన అంశం. సమావేశం ప్రారంభం నుంచే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు దూషణల పర్వం మొదలు పెట్టారు. ఒకానొక సందర్భంలో ఎవరెవరు తిట్టుకుంటున్నారో కూడా అర్థం కానీ పరిస్థితి నెలకొంది. సమావేశం మొత్తం రెండు వర్గాలుగా విడిపోయి తిట్ల పురాన దండకాన్ని ఎత్తుకుఉన్నారు. అబ్జర్వర్ ముందే కుర్చీలను గాల్లో ఎగిరేస్తు ఒకరు, కుర్చీని నెలకేసి కొట్టి అసహనాన్ని వ్యక్తం చేసిన ఓబీసీ జిల్లా చైర్మన్ ఇలా అందరు నానా హైరాన సృష్టించారు. కేవలం కొందరికి మాత్రమే సమాచారం ఇచ్చి అబ్జర్వర్ తో సమావేశం ఎలా నిర్వహిస్తారని కొందరు జిల్లా అధ్యక్షుడి తీరుపై రుసరుసలాడారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గానికి సమాచారం ఇవ్వలేదని. చిన్నారెడ్డి వర్గీయులతోనే తూతూ మంతంగా సమావేశం నిర్వహించడం జిల్లా అధ్యక్షుడికి తగదని మండిపడ్డారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటి నుంచి అనేక అవమానాలు, పోలీస్ కేసులు ఎదుర్కొన్నామని, గత పదేళ్ల క్రితం సైతం బీఆర్ఎస్ పాలనలో కూడా ఎన్ని ప్రలోభాలు పెట్టిన ఎక్కడ తగ్గలేదని, కొత్తగా పార్టీలోకి వచ్చిన వారి గురించి ప్రస్తావిస్తుండగా కొందరు నాయక లు పెద్ద ఎత్తున గొడవకు దిగారు. కొత్త పాత కలయికతోనే పార్టీ అధికారంలోకి వచ్చిందని, నియోజకవర్గంలోను కాంగ్రెస్ పార్టీ జెండా ఎగిరిందని కొందరు నాయకులు సీనియర్ నాయకుల తీరును తప్పు పట్టారు. వాకౌట్ చేసిన సభ్యులు... సమావేశం జరుగుతుండగా కేవలం చిన్నారెడ్డి వర్గీకులకు మాత్రమే మాట్లాడే అవకాశం ఇస్తున్నారని, కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి అవకాశం ఇవ్వకపోగా పదేపదే కొత్త పాత అనే పదం అనడం ఎమ్మెల్యే వర్గీయులను అవమానించడమే అవుతుందని నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, సత్యశిలారెడ్డి, ఎస్ఎల్ఎన్ రమేష్, బాపనిపల్లి వెంకటేష్ తోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు సమావేశం జరుగుతుండగానే మధ్యలో వాకౌట్ చేసి బయటికి వెళ్లిపోయారు. జిల్లా అధ్యక్షుడు అబ్జర్వర్ వచ్చిన సమాచారాన్ని కూడా సీనియర్ నాయ కులు ఇవ్వడం లేదని, ఏకపక్షంగా సమావేశం నిర్వహిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాకౌట్ చేసిన సభ్యులు... సమావేశం జరుగుతుండగా కేవలం చిన్నారెడ్డి వర్గీకులకు మాత్రమే మాట్లాడే అవకాశం ఇస్తున్నారని, కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి అవకాశం ఇవ్వకపోగా పదేపదే కొత్త పాత అనే పదం అనడం ఎమ్మెల్యే వర్గీయులను అవమానించడమే అవుతుందని నియోజకవర్గ సేవ విన్వయకర్త లక్కాకుల సతీష్, సత్యశిలారెడ్డి, ఎస్ఎల్ఎన్ రమేష్, బావనిపల్లి వెంకటేష్తో పాటు పెద్ద సంఖ్యలో నాయకులు సమావేశం జరుగుతుండగానే మధ్యలో వాకౌట్ చేసి బయటికి వెళ్లిపోయారు. పెద్దమందడి మండల అధ్యక్షుడు పెంటన్న యాదవ్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ను ఉద్దేశిస్తు నీకు ఆ పదవి ఎలా వచ్చిందని, చిన్నారెడ్డి లేకుంటే నీకు ఆ పదవులు ఎలా వచ్చేవని ఎదురుదాడికి దిగడంతో కొట్లాట పెద్దదిగా మారింది. చిన్నారెడ్డి, మేఘారెడ్డి వర్గీయుల మధ్య సమన్వయం లేకపోవడంతో సమావేశం ఆద్యాంతం రసభసాగా సాగింది. జిల్లాకు వచ్చిన అబ్జర్వర్ మాత్రం నాయకుల, కార్యకర్తల గొడవను చూస్తు కూర్చున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు లో తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం లో కొత్త కోరమాండల్ కోరో కేర్ కు రైతుల నుంచి విశేష స్పందన



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** గ్రామీణ వ్యవసాయ అభివృద్ధికి ఒక కీలకమైన అడుగుగా కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ గ్రైన్ మార్కెట్ రోడ్ లో కొత్త కోరో కేర్ సెంటర్ వ్యవసాయ స్టోర్ను మంగళవారం ఉదయం ఘనంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని కోరమాండల్ మన గ్రోమోర్ రిటైల్ బిజినెస్ హెడ్ జి బాబు ఆన్లైన్ మధ్యమం ద్వారా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి 150 మంది స్థానిక ప్రగతిశీల రైతులు హాజరై పెద్ద ఎత్తున స్పందించారు.ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రైతులు కంపెనీ అందిస్తున్న నూతన సేవలు మరియు నాణ్యమైన వ్యవసాయ ఇన్పుట్లను ఆసక్తిగా పరిశీలించారు.స్టోర్ ప్రారంభం అనంతరం రైతులకునిపుణులు చే సలహాలు అన్ని కంపెనీల క్రిమి సంహారక మందులు డ్రోన్ స్ప్రే వంటి ఆధునిక వ్యవసాయ సేవల వివరాలు తెలియజేయబడ్డాయి. రైతుల అభివృద్ధే మా లక్ష్యం కోరమాండల్ ప్రతినిది ఈ సందర్భంగా మాట్లాడిన కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ప్రతినిధి వి సంతోష్ ఏరియా మేనేజర్ మాట్లాడుతూ ఖమ్మం గ్రైన్ మార్కెట్ రోడ్ లో కోరో కేర్ సెంటర్ ప్రారంభించడం ద్వారా ఈ ప్రాంత రైతులకు మరింత చేరువగా ఉన్నాం. ప్రత్తి,మిరప వరి మరియు ఇతర పంటల సాగులో నాణ్యతను పెంచే ఆధునిక ఉత్పత్తులు సేవలు అందించడం ద్వారా వారి ఆదాయాన్ని మెరుగుపర్చాలనే లక్ష్యంతో మేము ముందుకెళు తున్నాము. స్టోర్ ద్వారా లభించే ప్రధాన సేవలు నిపుణుల చే సలహాలు మరియు సూచనలు. అన్ని కంపెనీల క్రిమి సంహారక మందులు డ్రోన్ స్ప్రే సాంకేతికత ద్వారా సమర్థవంతమైన పంట రక్షణ రైతుల నుంచి సానుకూల స్పందన ఈ కొత్త స్టోర్ తమ సాగుకు ఎంతో ఉపయోగపడుతుందని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. "ప్రతి సీజన్ లో మాకు నిపుణుల సలహాలు అవసరం. ఇలాంటి కేంద్రం ఉంటే మాకు ఎంతో మేలు జరుగుతుంది," అని ఒక రైతు పేర్కొన్నారు. స్థానిక వ్యవసాయ రంగానికి ఊతం ఈ స్థిరమైన వృద్ధి దిశగా కోరమాండల్ పడుతున్న ప్రతి అడుగు, స్థానిక వ్యవసాయ రంగాన్ని మరింత బలపరచాలనే లక్ష్యంతో జరుగుతోందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో ఇలాంటి సదుపాయాలను అందుబాటులోకి తేనున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో మన గ్రోమోర్ ప్రతినినిదులు జి బాబు నీకుంజ సాహు శ్రీనివాసరెడ్డి వి సంతోష్ సురేశ్ ఎండి రహ్మాన్ అభిరాజ్ కోరో కేర్ సెంటర్ సిబ్బంది ఖమ్మం పరిసర ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.

## రక్త గ్రహీతలూ.. తస్మాత్ జాగ్రత్త!



**కరీంనగర్, జూలై 29( ప్రభాత సూర్య ):** అత్యవసర సమయంలో రక్తం అవసరమయ్యే వారికీ నా ద్వారా ఉచితంగా రక్త దానం చేస్తున్నట్లు కరీంనగర్ సమాజ సేవకులు గాలిపెల్లి కుమార్ తెలిపారు అనారోగ్యం తో అత్యవసర గా రక్త కావలిసిన వారు తమను సంప్రదిస్తే దాతలను పంపిస్తామన్నారు. ఇటీవల కాలం లో రక్త దానం చేస్తామంటూ కొందరు వ్యక్తులు హైదరాబాద్ లో మోసలకు పాల్పడుతున్నారి, అలాంటి వారి పట్ల జాగ్రత్త గా ఉండాలన్నారు రక్త దానం చేసేందుకు వస్తామని ప్రయాణ ఖర్చులకు ఫోన్పే, ఇతర మాధ్యమాల ద్వారా నగదు అడిగి, నగదు పంపించాక ఫోన్లు స్విచాఫ్ చేస్తున్న సంఘటనల వల్ల రోగులు మరింత ఇబ్బందులు పడుతున్నారని కుమార్ తెలిపారు. నా ద్వారా సేవాకా ర్యక్రమాలు చేసేందుకు నా రక్త దాతలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు అన్నారు కరీంనగర్ శాశ్వత రక్తదాత కుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయాలనుకునేవారు. చేసే వారు వారి వివరాలను 9959506997 నెంబర్ కి పంపించాలన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ నామినేటెడ్ పోస్టులు, కార్పొరేషన్ చైర్మన్ ల జాబితాలను మీనాక్షి నటరాజనుకు అందజేసిన బండి రమేష్



**కూకట్ పల్లి, జులై 29 (ప్రభాత సూర్య) :**జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్ ఉమ్మడి మెదక్ జిల్లాలకు సంబంధించి గ్రామ మండల జిల్లా స్థాయి కమిటీలో ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తు పూర్తి చేసింది. పార్టీ నామినేటెడ్ పోస్టులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ లతో కూడిన జాబితాను జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సిద్ధం చేశారు. మంగళవారం గాంధీభవన్ లో ఎసిసి పరిశీలకురాలు రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ ల సమక్షంలో జరిగిన సమావేశంలో బండి రమేష్ ఈ జాబితాను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధు వరులు నాగుల పంచమి వేడుకలు



**పెబ్బేరు జూలై 29 ప్రభాత సూర్య** పెబ్బేరు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో దేవాలయాలు నాగుల పంచమి పండుగను భక్తులతో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు..వేకువ జాము నుంచే పిల్లలు,పెద్దలు, నూతన వధూ వరులు అందరూ తలారస్నానమాచరించి, నూతన వస్త్రాలు ధరించి, పుట్టలు, ఆలయాల వద్దకు వెళ్లి పుట్టలలో నాగ దేవతకు ఇష్టమైన చిమ్మిలి,చలిమిడి, అరటిపళ్లను, పాలు పోసి పూజలు నిర్వహించారు.పాము పుట్టలలో పాలు పోసి పేలాలను నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.తమ కుటుంబాల్లోని పిల్లాపాపలను సల్లంగా ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.శివుని ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ ఎస్సీ (బి) హాస్టల్లో రాత్రి బస



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ నిన్న ఖమ్మం నగరంలోని ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని చెప్పారు. ప్రతిరోజు అందిస్తున్న మెను వివరాలు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మరియు విద్యార్థుల విద్యాసామర్థ్యాలను పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు.అనంతరం విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు టి.స్టాలిన్ నాలుగో తరగతి సిబ్బంది విజయ్ కుమార్ తిరుపతిరావు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్య బాల పాఠశాలలో ఎన్నికలు

ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనది
స్కూల్ ఫౌండర్ , చైర్మన్ రేవరెండు ఫాదర్ రాజులు



**భువనగిరి , జులై 29( ప్రభాత సూర్య):** భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో దివ్య బాల స్కూల్ లో ఎన్నికలు నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం లొ ముఖ్య అతిథిగా స్కూల్ ఫౌండర్ చైర్మన్ రేవరేండు ఫాదర్ రాజులు , స్కూల్ కరస్పాండెంట్ చిన్నప్ప పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి అని తెలిపారు . మాట్లాడు ప్రజా స్వామ్యంలో ఓటు చాల విలువైనది అని తెలిపారు . విద్యార్థుల రాజకీయంగా ఎదగాలి అని పిలుపు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సౌజన్య మాట్లాడు ఎన్నికలు గెల్పుందిన విద్యార్థుల పాఠశాల అభివృద్ధి కి కృషి చెయ్యాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లొ ఉపాధ్యాయ, విద్యార్థుల పాల్గున్నారు

# రామగిరి ఖిలాపై శ్రావణమాస సందడే సందడి





ఆయుర్వేద మూలికలకు నిలయం రామగిరి ఖిలా.
రామగిరి దుర్గం లో చూడముచ్చటైన ప్రదేశాలు....
పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని పర్యాటకుల కోరిక....
పురావస్తు కు నిలయం రామగిరి ఖిలా.

శ్రావణమాసం వచ్చిందంటే ఖిల్లా పై శని సోమవారాల్లో సందడే సందడి ఉంటుంది. ప్రతి శ్రావణ మాసంలో మాత్రమే ఈ రామగిరి ఖిలాపై పర్యాటకులు వెళ్లి వస్తుంటారు. ఈ ఖిలాపై ఎన్నో కట్టడాలు మనకు దర్శనమిస్తాయి దీంతో ప్రతి శ్రావణమాసంలో లక్షల సంఖ్యలో పర్యాటకులు వచ్చి వెళ్లడం జరుగుతుంది. ఉమ్మడి కరీంనగర్ ప్రస్తుత పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ ప్రస్తుత రామగిరి మండలంలో బేగంపేట శివాలో గల రామగిరి ఖిలా చూడదగ్గ ప్రదేశాలకు నిలయంగా మారింది.

**దాని విశేషాలు ఇలా ఉన్నాయి.**

రామగిరి కి వెళ్లాలంటే పెద్దపల్లి నుండి మంథని కి వెళ్లే ప్రధాన రహదారి బేగంపేట క్రాస్ రోడ్డు నాగేపల్లి బస్టాండ్ వద్ద దిగి లోనికి వెళ్తే బేగంపేట గ్రామంలోని శివార్లలో మనకు రామగిరి కిల పైకి వెళ్ళవచ్చును.చారిత్రక ఆనవాళ్లకు సాక్ష్యంగా నిలు స్తూ.. అద్భుత కట్టడాలు.. శిల్ప కళలకు నిలయంగా ఉన్న రామగిరి ఖిల్లాపై శ్రావణమాసంలో సందడి మొదలైంది.. ప్రకృతి అందాలతో పర్యాటకులను ఆకర్షిస్తూ... ఆహ్లాదాన్ని పంచే ఖిల్లాకు ఆధ్యాత్మిక కేంద్రంగానూ గుర్తింపు ఉంది.. వందల ఏళ్ల చరిత్ర కలిగిన రామగిరి ఖిల్లాకు రాముడు నడియాడిన నేలగా పేరుంది... రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా మార్చాలనే డిమాండ్ ఎన్నో ఏళ్లుగా విని పిస్తున్నా.. ఆచరణలో మాత్రం అడుగు లు పడడం లేదు. అయితే ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి శ్రీధర్ బాబు జిల్లా అభివృద్ధి కోసం రూ. 5 కోట్ల నిధులను మంజూరు చేయడంతో పర్యాటకులు, ఇక్కడిప్రజల్లో ఆశలు చిగురించాయి. ప్రస్తుత ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు.

**ప్రకృతి అందాలకు నిలయం..**

ప్రకృతి అందాలకు రామగిరి ఖిల్లా నిలయంగా ఉంది, చారిత్రాత్మక నేపథ్యం కలిగిన బిల్లాపై అద్భుత కట్టడాలు, కళా సంపద ఇప్పటికి చెక్కు చెదరకుండా ఉంది. శ్రావణ మాసం మొదలు కావడంతో మరోసారి రామగిరి జిల్లా వై పు అందరి చూపు పడింది. ఆహ్లాదాన్ని పంచే ప్రకృతి రమణీయ అందాలను ఆస్వాదించేందుకు ప్రకృతి ప్రేమికులు బిలాను సందర్శించేందుకు వస్తున్నారు. రామగిరి దుర్గంపై కాకతీయుల కాలం లో అపురూపమైన శిల్పకళలు, కట్టడాలు నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. రామగిరి ఖిల్లాపైశ్రావణ సందడిసమేతుడైన శ్రీరామచంద్రుడు లక్ష్మణు డు. ఆంజనేయుడితోపాటు వనవాస సమయంలో రామగిరి దుర్గంపై విడిది చేసినట్లుగా దీంతో పర్యాటక కేంద్రం గానే కాకుండా ఆధ్యాత్మిక కేంద్రంగానూ రామగిరి జిల్లా ప్రసిద్ధి చెందింది. 200 రకాలకు పైగా వన మూలికలు లభించే బిల్లా ఆయుర్వేద వైద్యానికి మూల కేం ద్రంగా ఉంటుందని చరిత్ర చెబుతుంది.చారిత్రక నేపథ్యమిదే..!క్రీ.శ1 శతాబ్దంలో రామ గిరి కోటను నిర్మించారు. ఈ ప్రాంతాన్ని గౌతమిపుత్ర శాతకర్ణి పులోమావి పాలించినట్లు పెద్దబొంకూర్, గుంజపడుగు తవ్వ కాల్లో బయటపడిన ఆధారాలు తెలుపు తున్నాయి. చంద్రగుప్తుడు, బిందుసారు డు. అశోకుడు దుర్గాన్ని అభివృద్ధి చేశా రని చరిత్ర చెబుతుంది. క్రీ.శ 1158లో చాణక్య గుండ రాజును ఓడించి కాకతీ యులు రామగిరి దుర్గాన్ని స్వాధీనం చేసుకున్నారు. రామగిరి ఖిల్లాను ప్రతా పరుద్రుడు 1195 వరకు పాలించినట్లు చరిత్ర చెబుతోంది.ఖిల్లాలో నిర్మించిన ప్రవేశ ద్వారములుఓరుగల్లు మంత్రకూటముల శాసనాలు తెలియజేస్తున్నాయి. 1442 లో బహనీసుల్తాన్లు ఆక్రమించు కోగా, వారి నుంచి రెడ్డి రాజులు స్వాధీనం చేసుకుంటున్నట్లు ఆధారాలున్నాయి. 1595 లో మొగలాయిలు, 1606లో గోల్కొండ నవాబులు, తర్వాత మహ్మదీయులు నిజాం కాలం వరకు పాలించారు. కోటకు ఇరువైపులా 9 ఫిరంగులు, 40 తోపులుం డగా కాలక్రమేణా కేవలం ఒక్క ఫిరంగి మాత్రమే ఉంది.

**సంగీత నృత్యకళల ఆనవాళ్లు..**

పౌరాణికంగా కూడా రామగిరి ప్రత్యేక స్థానాన్ని సంపా దించుకుంది. శ్రీరామ చంద్రుడు వనవాసం సమయంలో ఖిలా పై తపస్సు చేసి శివలింగాన్ని ప్రతిష్టించి నట్లు పురాణా లు చెతున్నాయి. సీత సమేత రాముడు, హనుమాన్ విగ్రహం, నంది, శ్రీరాముడి విగ్రహం వద్ద వెయ్యి మంది తలదాచుకునేలా విశాల ప్రదేశం ఉంది. రాజుల పాలనలో రామగిరి ఖిల్లా పరిసర ప్రాంతానికి రామగిరి పట్టణం అనే పేరు వచ్చిందని, చుట్టు పక్కల గ్రా మాలు వాడలుగా ఉండి ఆస్థానంలో సంగీత నృత్య కళాకారులు ఉండే ప్రాం తాన్ని భోగం వాడ అనేవారని, కాల క్రమేణా బోగంపేటగా మారింది. కాకతీ యుల కాలంలో నిర్మించిన కోట శిల్ప కళా సంపదతో శోభిల్లుతుంది. శిల్పసాం స్కృతిక సంపదకు తార్కాణంగా నిలు స్తూ నిర్మిం చిన రాతి కట్టడాలు ఇప్పటికి నైపుణ్యాన్ని తెలియజేస్తున్నాయి.

**చూడాల్సిన ప్రదేశాలు..**

రామగిరి దుర్గంలో అంతర్భాగంలో సాలుకోట, సింహాల కోట, జంగకోట, ప్రతాపరుద్ర కోట, అశ్వశాలకోట, కొలు వశాల, మొఘల చరసాల, గజశాల, భజనశాల, సభాస్థలి వంటి వాటితోపాటు సీతమ్మ బావి, పసరు బావి, సీతమ్మ కొలను, రహస్యమార్గాలు, సొరంగాలు, ఫిరం టగులు తదితర ప్రదేశాలు పర్యా టకులను ఆకట్టుకు నేలా ఉంటాయి. వన వాస సమయంలో శ్రీ రాముడు రామ గిరిపై కొద్దిరోజులు కుటీరం ఏర్పరుచుకొని సీతాదేవి, లక్ష్మణులతో ఉన్నారని చరిత్ర చెబుతుంది. ఖిల్లా సీతా రామ లక్ష్మణులు సంచరించినట్లు చెబు తున్న ఆనవాళ్లు ఇప్పటికి చెక్కు చెదర కండా పర్యాటకులకు దర్శనమిస్తు న్నా యి. జిల్లాపై గల బండరాతిపై శ్రీరాముని పాదాలు సీతాదేవి స్నానమాచరించి న కొలనుతోపాటు శ్రీరాముడుతో సంచ రించిన ఆంజనేయస్వామి విగ్రహం కూడా నెలకొల్పబడి ఉంది.రామగిరి చరిత్రను వెలుగులోకి తెచ్చేం దుకు రచయితలు వ్యయ ప్రయాసల కోర్చి పుస్తక రూపం పుస్తక రూపంలో ప్రచురించారు. కాల్వశ్రీరాంపూర్ మండ లం మంగపేటకు చెందిన ఎర బాటి బాబురావు, కమానపూర్ మండలానికి చెందిన మాధవరావు, బలరాం దాసు లు, రామగిరి మహత్యం పేరుతో గ్రం దాన్ని రాశారు. అంతకుముందే చరిత్ర ను వెలికి తీసిన ఘనత బాల ప్రసాద్కు దక్కుతుంది. రామగిరి మండలంలోని రత్నాపూర్, బేగంపేట పరిధి లోని ఖిల్లావిశేషాలు ఇలా ఉన్నాయి..

**శ్రావణ మాసంలో సందడి..**

వర్షాకాలంలో పచ్చదనం పరుచుకోవ డంతో ప్రతి శ్రావణమాసంలో రామగిరి ఖిల్లాపై పర్యాటకుల సందడితో ఆహ్లా దకర వాతావరణం నెలకొంటుంది. శ్రా వణ మాసం ముగిసే ఆగష్టు 26 వరకు ప్రతి శని, సోమవారాలలో ఇక్కడ ఉత్స వాలు జరుగుతాయి. కాకతీయుల కాలం నాటి శిల్పకళా వైభవానికి తార్కాణంగా నిలుస్తున్న ఈ దుర్గం, ఆధ్యాత్మిక కేం దంగానూ భాసిల్లుతోంది. రామగిరి దుర్గంపై ప్రకృతి అందచందాల ను తిల కిస్తూ పర్యాటకులు మైమరచిపోతారు. ఆయుర్వేద వైద్యులు ఖిల్లాపై విలువైన వన మూలికలు సేకరిస్తారు. గత చరిత్ర వైభవానికి సజీవ సాక్ష్యమైన రామగిరి ఖిల్లా ప్రభుత్వం, పురావస్తు శాఖనిర్లక్ష్యం మూలంగా కళావిహీనమవుతోంది. ప్రా చీన సంస్కృతికి కళావైభ వానికి అద్దం పట్టిన ఇక్కడి కట్టడాలు కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికై నా కళాసంపద కనుమరుగు కాకుండా రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉంది.

**మంత్రి చొరవతో చిగురించిన ఆశలు...**

తెలంగాణ రాష్ట్రంలో ఏడాదిన్నర క్రితం ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చొరవ. తీసుకోవడంతో పర్యాటకుల్లో ఆశలు చిగురించాయి. రామగిరి ఖిల్లాను పర్యా టకకేంద్రంగా మార్చేందుకు రూ. 5 కోట్ల నిధులను గతంలో మంత్రి శ్రీధర్ బాబు మంజూరు చేయించారు. ఈ నిధుల తోనైనా రామగిరి ఖిల్లా అభివృద్ధికి అడు గువడతాయనిపర్యాటకులు, ఈ ప్రాంత ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## సిద్దిపేట జిల్లాలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి గడ్డం వివేక్

**సిద్దిపేట :** మంత్రి గడ్డం వివేక్ సిద్దిపేట జిల్లాలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, జిల్లా ఇన్చార్జి కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగర్వాల్, సిద్దిపేట ఆర్డీవో సదానందం, డిఎం సివిల్ సప్లై ప్రవీణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మం వివేక్ వెంకటస్వామి కామెంట్స్:10 సంవత్సరాలుగా రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులకోసం ఎదురు చూస్తున్నారు.ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలకు ఎలా సేవచ్చేయాలనే అలోచించి ప్రజా ఉపయోగ కార్యక్రమాలను ప్రవేశపెట్టారు. దానిలో ఒకటి కొత్త రేషన్ కార్డుల పంపిణీ.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేషన్ కార్డులను ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం అందిస్తుంది సిద్దిపేట అర్బన్ మరియు రూరల్ మండలాలకు దాదాపు 10 వేల కార్డులు అందిస్తున్నాము. జిల్లా వ్యాప్తంగా పాత రేషన్ కార్డుల్లో లబ్ధిదారుల చేర్పులు, మరియు కొత్త కార్డులు కలిపి 52 వేల మందికి అదనంగా లబ్ధి చేకూరుతుంది. గతంలో ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యంను లబ్ధిదారులు వాడలేదు కానీ పేద ప్రజలకు రుచికరమైన పౌష్టికహారం అందించాలినే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి సర్కారు రేషన్ కార్ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 9 వేల కోట్ల రూపాయలను సన్నబియ్యం పథకం అమలు కోసం ఖర్చు చేసింది. సిద్దిపేట నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినాము. జిల్లాకు మొత్తం 10 వేల ఇండ్లకు పైగా మంజూరు చేసాము.క్యాబినెట్ మీటింగ్ లో సీఎం అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా , మరియు ఇండ నిర్మాణం వేగంగా పూర్తయ్యాల పరిరక్షించా లన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లక్షల ఇండ్లు కట్టెందుకు ప్రభుత్వం చర్య తీసుకుంది.సిద్దిపేట అభివృద్ధి కోసం అవుసరమైన నిధులు తీసుకొస్తా.అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వానిది జిల్లా అభివృద్ధికి కృషి చేస్తా. జిల్లా కలెక్టర్ కె.హైమావతి కామెంట్స్:ఎన్నో సంవత్సరాలనుండి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వం ఇప్పుడు అందిస్తుంది.

## పేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ :** 18 నెలల కాలంలో హాస్టల్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి40 శాతం డైట్, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిల పెంపు.వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా వసతి గృహ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్.పేద విద్యార్థులకు మెరుగైన విద్య, అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా లక్ష్యంగా పని చేస్తున్నామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తో కలిసి వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిఎం ఉషా పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల నిధులతో మహిళా వసతి గృహము హాస్టల్ భవనం నిర్మాణం కి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. శాసనసభ్యుడిగా ఎన్నికైన తర్వాత తొలిసారి అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పర్యటించిన సందర్భంగా బాలికలు హాస్టల్ వసతి లేక పడుతున్న ఇబ్బందులను గమనించి సీఎం దృష్టికి తీసుకుని వెళ్ళానని అన్నారు. విద్య పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాముఖ్యత, పేదలు చదువుకునే పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పిస్తూ పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం హాస్టల్ నిర్మాణానికి 10 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. 2005 సంవత్సరంలో అగ్రహారం డిగ్రీ కళాశాలలో సైన్స్ వింగ్ ఏర్పాటు కోసం అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి సహకారంతో ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. హాస్టల్ వసతి కారణంగా ఎక్కువమంది బాలికలు ఉన్నత చదువులు చదువుకుంటారని ప్రభుత్వ విప్ పేర్కొన్నారు.రెసిడెన్షియల్ విద్యార్థులు చదువుకునే పేద పిల్లల కోసం ప్రజా ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. పేద పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని లక్ష్యంతో కామన్ డైట్ మేన్యూ ప్రవేశ పెట్టామని అన్నారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ. నాగ పంచమి రోజు పీఎం ఉష పథకం క్రింద 9 కోట్ల 20 లక్షల రూపాయలతో అగ్రహారం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బాలికల వద్ద గృహ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. 18 నెలల కాలంలో ఈ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు స్థానిక నాయకులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ విలువలను బిఆర్ఎస్ పార్టీ దిగజార్చుతుంది

**షాద్ నగర్ :** బీజేపీ వంకర టింకర సమాధానాలు మానేసి బిసి బిల్లు ప్రవేశపెట్టాలి.పార్టీ మెప్పు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ని వ్యక్తిగతంగా విమర్శించడం సిగ్గు చేటని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ... మంచి సంస్కృతి కి, విలువలకు, పోరాటానికి నిలయమైన తెలంగాణ గడ్డ అన్నారు. తెలంగాణ తెచ్చుకున్నది మీ లాంటి వారి రౌడీ ఇజం చూడటానికి కాదన్నారు. బిఆర్ఎస్ అధికారం కోసం చేసే ఆకృత్యాలు ప్రజలకు కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుం దన్నారు. తెలం గాణ వచ్చింది ఒక్క పార్టీ వల్లనో కాదన్నారు. ఎందరో బలిధానాల ఫలితమే తెలంగాణ అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు చేసే ఆకృత్యలపై న్యాయపరంగా పోరాడతామన్నారు. బిసి కల కోసం 42% రిజర్వేషన్ పట్టుబట్టి ముఖ్యమంత్రి పోరాడుతున్నారు. బిల్లు చెయ్యాల్సిన బీజేపీ పార్టీ వంకరటింకార సమాదానలు చెబుతుందన్నారు. చేతనైతే పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలన్నారు.

## ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ

**మాజీ మంత్రి, తలసాని శ్రీనివాస్ యాదవ్**

**హైదరాబాద్ :** ఆగస్టు 8వ తేదీన కరీంనగర్ జిల్లాలో బీసీల భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ల అమలుపై తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన బీసీ ముఖ్య నాయకులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తూ వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున త్వరలోనే బీసీ ప్రతినిధుల బృందం రాష్ట్రపతిని కలవనుందని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాకే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.ఓట్ల కోసమే కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చిందని మండిపడ్డారు. పారదర్శకత లేకుండా కులగణన జరిపి, హడావుడిగా అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లును పెట్టిందన్నారు. రాష్ట్రపతి వద్ద బిల్లు పెండింగ్‌లో ఉండగానే ఆర్డినెన్స్ తీసుకొస్తామనడం రాజ్యాంగ విరుద్ధం. 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే చట్టబద్ధత లభిస్తుందని అసెంబ్లీలో తాము స్పష్టం చేసినం. అమలు కాదని తెలిసే కాలయాపన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మభ్య పెడుతుందన్నారు.ఢిల్లీలో ధర్నా చేస్తామనడం కొత్త డ్రామాకు కాంగ్రెస్ కుట్ర. బిజెపి, కాంగ్రెస్ పార్టీల వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్తాము. మీ చేతుల్లోనే ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీలో 42 శాతం రిజర్వేషన్ ఎందుకు అమలు చేయరు. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇచ్చి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి. వివిధ ప్రభుత్వ శాఖలలో కూడా బీసీలను అణచివేస్తున్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా ఎన్నికలు జరిపితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టేందుకు బీసీలు సిద్ధంగా ఉన్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

## ఆగస్టు 2వ తేదీన నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా

**హైదరాబాద్ :** నిరుద్యోగులకు శుభవార్త. ఆగస్టు 2వ తేదీన నాంపల్లిలోని రెడ్ రోజ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ మేరకు మెగా జాబ్ మేళా నిర్వాహకులు మన్నన్ ఖాన్ ఇంజినీర్ అధికారికంగా ప్రకటించారు. ఈ మెగా జాబ్ మేళాలో అనేక కంపెనీలో పాల్గొననున్నాయని తెలిపారు. ఫార్మా, హెల్త్, ఐటీ, ఎడ్యుకేషన్, బ్యాంక్ సెక్టార్లతో పాటు వివిధ రంగాలకు చెందిన కంపెనీలు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసుకోనున్నాయి. వీటిలో కొన్ని కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోం సదుపాయాన్ని కూడా కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మెగా జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిస రిగా పది, ఆపై తరగతులు ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. మెగా జాబ్ మేళాలో పాల్గొన దలచుకునే వారు మరిన్ని వివరాలకు 8374315052 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

## ఫామ్ ఆయిల్ పంటతో ఆర్థిక బలం

**మంత్రి తుమ్మల**

**వికారాబాద్ :** పామ్ ఆయిల్ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులతో ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సూచించారు. వికారాబాద్ పరిసర ప్రాంతంలోని కొత్రేపల్లిలోని కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో చేపట్టిన మెగా ఆయిల్ ఫామ్ ప్లాన్ టేషన్ డ్రైవ్ లో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసన సభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వ్యవసాయ శాఖ మంత్రి నాగేశ్వరావు మాట్లాడు తూ... రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి రైతులను ఆదుకునే దిశగా పనిచేస్తుందన్నారు. పామ్ ఆయిల్ పంట సాగుతో అధిక లాభాలు ఆర్జించడంతో పాటు మూడు సంవత్సరాల పాటు అంతర్గత కూరగాయ పంటలతో వ్యవసాయం సాగు చేయవచ్చునని మంత్రి తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం సబ్సిడీని అందిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యధికంగా ప్రాముఖ్యత నిస్తూ రైతుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర లోనే వ్యవసాయ రంగం కోసం లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసిందని, రైతులను రుణ బారం నుండి విముక్తులను చేయడానికి 25 లక్షల మంది రైతులకు చెందిన 21 వేల కోట్ల రుణాలను మాఫీ చేయడం జరిగిందని సభాపతి తెలిపారు. రైతు భరోసా ను ఏడాదికి ఎకరాకు 12 వేలకు పెంచి కేవలం తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో వేయడం జరిగిందని ఆయన అన్నారు. రైతు బీమా, సన్న రకాల వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్, వ్యవసాయ రంగానికి ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమల శాఖ డైరెక్టర్ యాస్మీన్ భాష, డిప్యూటీ డైరెక్టర్ నీరజ గాంధీ , జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి సత్తార్, వ్యవసాయ శాఖ అధికారి రాజా రత్నం, ఆర్డీఓ వాసుచంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మూసీనదిలో ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికారులు

**హైదరాబాద్ :** మూసీనది గర్భంలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. చాదరఘాట్ బ్రిడ్జి నుంచి పాత బస్తీ ఉస్మానియా ఆస్పత్రి మార్చురీ వరకు పలు ప్రాంతాల్లో ఆక్రమణలు తొలగించారు. ఈ స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. చదును చేసి షెడ్డులు నిర్మించి కిరాయికి ఇస్తున్నారు కబ్జాదారులు. మూసీ ఆక్రమణలపై హైడ్రాకు వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో చర్యలు చేపట్టారు. 3.10 ఎకరాల మేర కబ్జా చేసి షెడ్డు నిర్మించి అక్రమ వ్యాపారం చేస్తున్నారు ఆక్రమణ దారు తికారంసింగ్. అలాగే 1.30 ఎకరాల మేర కబ్జా చేశారు ఆక్రమణ దారు పూనమ్ చాంద్ యాదవ్.5.22 ఎకరాల మేర కబ్జా చేశారు జయకృష్ణ. కబ్జా చేసిన వారంతా అక్కడ షెడ్డులు వేసి.. వాటిని అద్దెకు ఇచ్చి వ్యాపారం చేస్తున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు. బస్సులు, లారీల పార్కింగ్ కోసం కిరాయికి ఇస్తూ ఆక్రమణ దారులు వినియోగిస్తున్నారు. ఆ ప్రాంతంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు స్థానికులు హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. మూసీ గర్భంలో మట్టిపోసి షెడ్డులని నిర్మించినట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. నర్సరీ బిజినెస్ నిర్వహణ, ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించారు. హైడ్రా అధికారులు తీసుకుంటున్న చర్యలపై పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## బోరు లోనుంచి డ్రైనేజీ వాటర్

**దుండిగల్ :** మల్లంపేట లోని మాదాసు రామచంద్రయ్య కాలనీలో గత కొన్ని రోజుల నుండి ప్రతి ఇంట్లో బోర్ లో నుండి డ్రైనేజ్ వాటర్ రావడంతో కాలనీవాసులు అస్వస్థకు గురి కావడం జరుగుతుంది. చిన్నపిల్లలకు వామిటింగ్స్, విరోచనాలు,కడుపునొప్పి ఆస్పత్రి పాలు అవుతున్న కూడా పలుమార్లు అధికారుల మరియు స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోకపోవడంతో కాలనీవాసులు రోడ్ ఎక్కడం జరిగింది.

# నైట్ షెడ్యూల్ టైం..


## రాంచరణ్ పెద్ది షూటింగ్ ఇప్పుడెక్కడ జరుగుతుందో తెలుసా..?

ఉప్పెన ఫేం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ నటిస్తోన్న చిత్రం పెద్ది పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. పెద్ది షూటింగ్‌కు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం నైట్ (రాత్రిపూట) షూటింగ్ కొనసాగుతుంది. రామోజీఫిలింసిటీలో రాంచరణ్ అండ్ టీంపై వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఈ షెడ్యూల్‌లో జాన్వీకపూర్, రాంచరణ్‌పై వచ్చే పాటను కూడా షూట్ చేయనున్నారట. త్వరలోనే షూటింగ్‌కు సంబంధించి మరిన్ని వివరాలపై క్లారిటీ రానుందని తెలుస్తోంది. పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో జగపతిబాబు, దివ్యేందు శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, వృద్ధి సినిమాస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. శంకర్ డైరెక్షన్‌లో వచ్చిన గేమ్ ఛేంజర్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. దీంతో ఉప్పెన డైరెక్టర్‌తో ఈ సారి ఎలాగైనా మంచి హిట్టుకొట్టాలని చూస్తున్నాడు.



# ఫ్యాషన్‌షోలో తళుక్కుమన్న జాన్వీ కపూర్






# భయపెట్టిస్తోన్న ప్రభాస్ తాత

గ్లోబల్ స్టార్ ప్రభాస్ టాలీవుడ్ దర్శకుడు మారుతి డైరెక్షన్‌లో నటిస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ రాజాసాబ్ హార్రర్ కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో మలబారు భామ మాళవిక మోహనన్ ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం పలుమార్లు వాయిదా పడుతూ వస్తోంది. ఫైనల్‌గా ఈ చిత్రాన్ని డిసెంబర్ 5న విడుదల చేస్తున్నారు. కాగా ప్రమోషన్స్‌లో భాగంగా మేకర్స్ బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ లుక్ ఒకటి విడుదల చేశారు. ఈ చిత్రంలో సంజయ్ దత్ ప్రభాస్ తాత పాత్రలో నటిస్తున్నాడు. మున్నాభాయ్ బర్త్ డే సందర్భంగా మేకర్స్ రాజాసాబ్ నుంచి కొత్త పోస్టర్ విడుదల చేశారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడని తెలియజేస్తూ రిలీజ్ చేసిన పోస్టర్ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. భారీగా పెరిగిన తలవెంట్రుకలు, గడ్డంతో సంజూ బాబా పాత్ర సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన రాజాసాబ్ గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇవ్వడం పక్కా అని క్లారిటీ ఇచ్చేస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ మోషన్ పోస్టర్ రికార్డ్ బ్రేకింగ్ వ్యూస్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే.



## ప్రభాస్ మనసు గెలుచుకున్న మహావతార్ నరసింహ..

### పవర్ ఫుల్ విజన్ అంటూ కామెంట్

హరిహర వీరమల్లు చిత్రం రిలీజ్ అయిన తర్వాతి రోజు సైలెంట్‌గా థియేటర్స్‌లోకి వచ్చి కేవలం మౌత్ టాక్‌తో భారీ కలెక్షన్స్ సాధిస్తున్న చిత్రం మహావతార్ నరసింహ. 50 ఏళ్ల క్రితం వచ్చిన క్లాసిక్ మూవీ "భక్త ప్రహ్లాద" తెలుగు సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. శ్రీ మహావిష్ణువు భక్తుడైన ప్రహ్లాదుని జీవితం ఆధారంగా రూపొందిన ఆ చిత్రం, అప్పట్లో అన్ని వర్గాల ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఎస్వీ రంగారావు హిరణ్యకశిపుడిగా, అంజలీదేవి ప్రహ్లాదుని తల్లిగా, తరుణ్ మదర్ రోజారమణి ప్రహ్లాదుడిగా నటించిన ఈ చిత్రానికి చిత్రపు నారాయణమూర్తి దర్శకత్వం వహించారు. మెయ్యప్పన్ నిర్మించిన ఈ చిత్రం ప్రహ్లాదుడి కథకు సినిమాటిక్ రిఫరెన్స్‌గా నిలిచిపోయింది. అయితే, ఇప్పుడు ఆ గొప్ప కథను ఆధునిక సాంకేతికతతో, అద్భుతమైన విజువల్స్‌తో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చింది హొంబలే ఫిల్మ్స్. మహా విష్ణువు దశావతారాల ఆధారంగా పదేళ్లపాటు వరుసగా సినిమాలు చేయనున్న నేపథ్యంలో మరో నిర్మాణ సంస్థ క్లీమ్ ప్రొడక్షన్స్ తో చేతులు కలిపింది హొంబలే. మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తొలి చిత్రం మహావతార్ నరసింహ కాగా, ఇది బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల వర్షం కురిపిస్తుంది. ఈ 3%ఐ% యానిమేషన్ మూవీలో మొదటి నలభై నిమిషాలు, చివరి అరగంట భారీ ఎమోషనల్ హైలైట్‌గా నిలుస్తున్నాయని ప్రేక్షకులు చెబుతున్నారు. థియేటర్లలో ఈలలు, కేకలతో సందడి మామూలుగా లేదంటూ రివ్యూస్ వెల్లువెత్తుతున్నాయి. సినిమా లోని గ్రాఫిక్స్, వీఎఫ్ఎక్స్ వర్క్ ప్రపంచ స్థాయిలో ఉందన్న ప్రశంసలు వినిపిస్తున్నాయి. పురాణాలను ఆధునిక తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పే ప్రయత్నంగా ఈ మూవీ నిలుస్తోంది. తాజాగా ఈ చిత్రాన్ని వీక్షించిన ప్రభాస్ మూవీపై ప్రశంసల జల్లు కురిపించారు. పవర్ ఫుల్ విజన్‌తో మహావతార నరసింహ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన హొంబలే ఫిల్మ్ కి శుభాకాంక్షలు. సినిమా చాలా బాగుంది. యాక్షన్ సన్నివేశాలు, యానిమేషన్ రూపంలో తీర్చిదిద్దిన సన్నివేశాలు అద్భుతం. దర్శకుడు అశ్విన్ కుమార్, చిత్ర బృందానికి నా అభినందనలు అని పేర్కొన్నారు. ప్రభాస్ ఈ సినిమాపై తన అభిప్రాయం వ్యక్తం చేసినందుకు హొంబలే చిత్రబృందం కృతజ్ఞతలు తెలియజేసింది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.